PRGI Reg No -“APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 59, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 19 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-



## ఎన్డీయేకు చీకటి రోజు.. వారికి తొలి ఓటమి

ఇది డీలిమిటేషన్, మహిళల హక్కుల కోసం తీసుకొచ్చిన బిల్లు కాదు

విపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని ఓడించాయి

ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయం

“బిల్లు ఆమోదం పొందినా..

పొందకపోయినా అది తమకు విజయమే

ఢిల్లీ: లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ స్పందించారు. మిగతా..2లో

## విపక్షాలు శిక్ష అనుభవించక తప్పదు ప్రధాని మోదీ



కోట్ల మంది మహిళలకు విపక్షాలు సమాధానం చెప్పాలి

రాబోయే రోజుల్లో ఆ పార్టీలు శిక్ష అనుభవించక తప్పదు”

పండుగ చేసుకుంటున్నారా?: కిరణ్ రిజిజు

డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగదని..

మహిళా రిజర్వేషన్ల విషయంలో తాము చిత్తశుద్ధితోనే వ్యవహరించాం



## దక్షిణ భారత్, చిన్న రాష్ట్రాలకు విపక్షాలు అన్యాయం చేశాయి

ఇప్పటివరకు ఆర్టికల్ 81 ప్రకారం రాష్ట్రాల మధ్య స్థానాల పంపిణీ ఫ్రీజ్‌లో ఉండేది

ఈ బిల్లులు లేకపోతే, 2026 జనగణన తర్వాత జనాభా ఆధారంగా మాత్రమే స్థానాలు నిర్ణయిస్తారు

అమరావతి: పునర్విభజన, రాజ్యాంగ సవరణ బిల్లులను అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు.. దక్షిణ భారతదేశం, ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేశాయని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. ఇప్పటివరకు ఆర్టికల్ 81 ప్రకారం రాష్ట్రాల మధ్య స్థానాల పంపిణీ ఫ్రీజ్‌లో ఉండేదని వ్యాఖ్యానించారు. ఈ బిల్లులు లేకపోతే, 2026 జనగణన తర్వాత జనాభా ఆధారంగా మాత్రమే స్థానాలు నిర్ణయిస్తారన్న లోకేశ్.. దీంతో మంచి పనితీరు చూపిన రాష్ట్రాలు నష్టపోతాయన్నారు. ఇది ఫెడరల్ సమతుల్యతపై నేరుగా దాడి చేసినట్లేనన్నారు. ఈ నష్టం ప్రతిపక్ష పార్టీల వల్ల జరిగిందని లోకేశ్ విమర్శించారు.

# “మన భూమి, మన పంట, మన వంటకు చేయూత ఇవ్వండి

## అక్కడ తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా ఏర్పాట్లు చేస్తాం

- ★ జాతీయ రహదారుల వెంట ‘తెలుగుదనం’
- ★ రైతు సొసైటీలకు ప్రతి జిల్లాలో ఐదెకరాలు లీజుకివ్వండి
- ★ సీఎంకు వివరించిన సేవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విజయ్‌రామ్
- ★ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను సీఎం చంద్రబాబుకు చూపిస్తున్న విజయ్‌రామ్, ఝాన్సీలక్ష్మీబాయి తదితరులు



అమరావతి: “మన భూమి, మన పంట, మన వంటకు చేయూత ఇవ్వండి. రైతు సొసైటీలకు జాతీయ రహదారుల వెంట ఐదెకరాలు లీజుపై కేటాయించండి. అక్కడ ‘తెలుగుదనం’ పేరుతో 600 రకాల ఆంధ్ర వంటకాలను పరిచయం చేస్తాం. అమ్మమ్మ, నానమ్మల చేతివంట రుచి చూపిస్తాం’ మిగతా..2లో

## మహిళా బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు సీఎం రేవంత్ రెడ్డి



2లో

- మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారు
- మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది
- “మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి
- మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారు

## తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు ఈసీ కసరత్తు..

### మే నెలలోనే ఎన్నికలు?

- ★ మే నెలలోనే పోలింగ్ నిర్వహించేందుకు వేగంగా కసరత్తు
- ★ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు గ్రీన్ సిగ్నల్‌తో ముందుకు సాగుతున్న ప్రక్రియ




హైదరాబాద్: తెలంగాణలో మరోసారి ఎన్నికల వాతావరణం వేడెక్కింది. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇప్పుడు మండల, జిల్లా ప్రజాపరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కసరత్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా తయారీకి మిగతా..2లో



2లో

## బుధవారమే డెడ్‌లైన్.. ఒప్పందం

### కుదరకుంటే మళ్లీ బాంబులు

ఢిల్లీ: అణు ఒప్పందం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. వచ్చే బుధవారం లోపు ఒప్పందం ఖరారు కాకపోతే ఇరాన్‌పై మళ్లీ బాంబు దాడులు ప్రారంభిస్తామని ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. అయితే, ట్రంప్ వాదనలను ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అవన్నీ అబద్ధాలని కొట్టిపారేసింది.

## మహిళలకు ద్రోహం చేయడం జాతి విద్రోహమే



నిడదవోలు: తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నిరసన ర్యాలీ చేపట్టాయి. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్రోహమంటూ నేతలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ ర్యాలీలో కూటమి నేతలు మాధవ్, కందుల దుర్గేశ్, సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. ‘రిజర్వేషన్లు వస్తాయని మహిళలు ఆశపడ్డారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్, మిత్ర పక్షాలు మహిళా బిల్లును అడ్డుకున్నాయి. మహిళలకు ద్రోహం చేయడం జాతి విద్రోహం. మహిళలను గౌరవించి.. అన్ని రంగాల్లో ఆదరించడం మన సంస్కృతి. సంస్కృతి, సంప్రదాయాలకు భిన్నంగా ద్రోహం చేశారు. ఇది ప్రారంభం మాత్రమే. మహిళా లోకమంతా ఏకమైంది” “చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని విపక్షాలు ఆరోపించాయి. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్రం స్పష్టత ఇచ్చింది. మహిళల రిజర్వేషన్ల కోసం మూడు దశాబ్దాలుగా పోరాడుతున్నాం. పోరాడి సాధించుకునే సమయంలో అడ్డుకోవడం క్షమించరాని నేరం. విపక్ష పార్టీలు ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతాయి” అని చంద్రబాబు ధ్వజమెత్తారు.



## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయండి: సీఎం రేవంత్

- ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుంది

దిల్లీ: కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# భారతదేశ చరిత్రలో మరపురాని దినం

## జాతీయ విపత్తును నివారించిన రోజు

- ➤ అప్పుడే ప్రధాని మోదీకీ లేఖ...
- ➤ అభివృద్ధిలో పాలుపంచుకున్న రాష్ట్రాలకు శిక్ష కాకూడదని...
- ➤ మహిళా రిజర్వేషన్లు ప్రజాస్వామ్యానికి నైతిక అవసరం
- ➤ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: లోక్‌సభలో రాజ్యాంగ సవరణ నల్ల బిల్లును ఓడించడానికి రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్ష నాయకులంతా మిగతా..2లో

## లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు చుక్కెదురు... విపక్షాల తీరుపై చంద్రబాబు ఫైర్



- లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించని వైనం
- అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు
- మూడింట రెండొంతుల మెజారిటీ రాకపోవడంతో వీగిపోయిన బిల్లు
- కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలే కారణమన్న సీఎం చంద్రబాబు
- ఇది మహిళలకు చేసిన ద్రోహమని వ్యాఖ్య

అమరావతి: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే కీలక బిల్లును అడ్డుకోవడం మిగతా..2లో

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

ఆదివారం - 19 -ఏప్రిల్ - 2026

## విద్యా సంస్థల్లో సైకాలజిస్టులను నియమించాలి !

**డాక్టర్ ఎన్. బి. సుధాకర్ రెడ్డి డిమాండ్**

నేటి శుభోదయ ::: తిరుపతి, ఏప్రిల్ 18:రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో విద్యార్థుల మానసిక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యం లభించడం లేదని ఆంధ్ర ప్రదేశ్ చైతన్య వేదిక కన్వీనర్, సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్. బి. సుధాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, అన్ని విద్యా సంస్థల్లో సైకాలజిస్టులను నియమించాలని శనివారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కు లేఖ రాశారు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికల ప్రకారం, 2013లో దేశవ్యాప్తంగా సుమారు 8,500 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోగా, 2023 నాటికి ఈ సంఖ్య 14,000కు పైగా చేరిందని తెలిపారు. కేవలం పదేళ్లలో ఈ సంఖ్య సుమారు 65% పెరగడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోందన్నారు.

## గంటల వ్యవధిలో ఆలయ దొంగతనం చేధన

**- పోలీస్ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన కమిటీ సభ్యులు**



ఒంగోలు' నేటి శుభోదయ ::: స్థానిక సీతారామపురం, ఉత్తరం వైపు నుండి శ్రీగిరి స్కందగిరి వెళ్లే మార్గం మొదలులో జేసీ గృహమునకు కూతవేటు దూరములో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో శుక్రవారం రాత్రి దొంగలు హుండీ తెరచి ఒక లక్షన్నర రూపాయలు దోచుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకుని స్థానిక భక్తులు, ప్రజలు సంబంధిత ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ కి సమాచారం అందిన వెంటనే తగు సిబ్బంది , క్లూస్ టీం సంఘటనా స్థలానికి విచ్చేసి వివరాలను సేకరించి, సంబంధిత దొంగ నుండి దేవస్థానం హుండీ నుండి దోచిన నగదును స్వాధీన పరచుకోవడం జరిగింది . విచారణలో అతను ఒక మానసిక రోగిగా, అతనికి ఎటువంటి ఆధారం సంబంధిత బంధువులు ఎవరు లేకపోవడంతో ఇలా చేస్తున్నట్టు ఈ సందర్భంగా ఒంగోలు పట్టణ సిఐ నాగరాజు తెలపడం జరిగింది . అనంతరం దేవస్థానం నగదును కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఇందుర్తి పవన్ విగ్నేష్, పాపిశెట్టి సురేంద్ర, గణేష్ ట్రావెల్స్ గణేష్, బేతనమూడి సాయి, శివ, కరవది రాజేష్, ధనిశెట్టి రాములు సిఐ నాగరాజు, రక్షక దళ సిబ్బందికి. సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## దేశంలో పెరుగుతున్న జిహాదిల

**- ప్రణాళికాబద్ధమైన కుట్రలకు వ్యతిరేకంగా ర్యాలీ, ధర్నా**

**- కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పణ**

**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న వీహెచ్పీ, బజరంగ్దళ్ కార్యకర్తలు**




ఒంగోలు, నేటి శుభోదయ ::: దేశంలో పెరుగుతున్న ముస్లింల జిహాది, వికృత మానసిక ప్రవృత్తి, అక్రమ ఆక్రమణలు, ప్రణాళిక బద్ధమైన కుట్రలకు వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కేశవ స్వామి పేటలోని ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం వద్ద నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రకాశం భవనం వరకు జిహాదీల ఉన్మాద చేష్టలకు బలవుతున్న హిందూ ఆడబిడ్డల రక్షణకు చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రకాశం భవనం వద్ద గల అశోక స్థూపం వద్ద మానవహారంగా ఏర్పడి ఇటీవల టిసిఎస్ నాసిక్లో వెలుగు చూసిన లవ్ జిహాద్ ఘటనలు, హిందూ యువతులపై శారీరక వేధింపులు, బలవంతపు మతమార్పిడికి గురి చేస్తున్న ఘటనలు, ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల లో జిహాది భావనలు కలిగిన ముస్లిం వైద్యుల భాగస్వామ్యం, దేశంలో అటవీ భూములు, ప్రభుత్వ భూములు, రైల్వే శాఖ సైన్యానికి చెందిన రక్షిత భూములను ఆక్రమించడం తద్వారా జాతీయ భద్రతకు ముప్పువాటిల్లేలా చేస్తున్న జిహాదీ మూకలను అరికట్టాలని, ఆహారాన్ని కలుషితం చేయడం, ముస్లింలు తమ సంఖ్య ఎక్కువగా ఉన్నచోట హిందువులు గిరిజనులు అల్ప సంఖ్యాక కుటుంబాలను వేధింపులకు గురిచేస్తూ వారిని ఆయా ప్రదేశాల నుండి వలస వెళ్లేలా చేస్తున్నారని, ఇటువంటి దేశ వ్యతిరేక, రక్షణ, జాతీయ భద్రతకు సవాలుగా నిలుస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని మరియు ప్రభుత్వ, బహిరంగ భూముల్లో జరిగిన అక్రమ ఆక్రమణలను తొలగించాలని, బలవంతపు మత మార్పిడి వంటి చర్యలను అరికట్టాలని, కఠినమైన చట్టాల ఏర్పాటు కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం పౌర సమాచార అధికారి రవిబాబు ద్వారా జిల్లా కలెక్టర్ రాజబాబు, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ సంయోజక్ తిమ్మిరి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఈమని బలరాం, సోమ సుబ్బారావు, బజరంగ్దళ్ రామకృష్ణ, ఇనమనమెళ్ళూరి సీతారామయ్య, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, సాదు శ్రీనివాస గుప్తా, రామానుజ పెరుమాళ్, బోయపాటి రవి, పసుమర్తి వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి హరిబాబు, జంధ్యం రాధారమణ గుప్తా, ధనిశెట్టి రాము, సెగ్గెం శ్రీనివాసరావు, దేవ కుమారి, మక్కపాటి వెంకటేశ్వర్లు, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల సేవలను కొనియాడిన రైతు నేతలు

**- ఘనంగా నల్లమల కు ఘన సత్కారం**




తిరుపతి, ఖమ్మం, నేటి శుభోదయ ::: తిరుపతి పట్టణం టి టి డి మహతి ఆడిటోరియం లో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రకృతి వ్యవసాయ దారుల సమ్మేళనం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి అగ్రి-హార్టీ కల్చర్ సొసైటీ ముఖ్య సలహాదారులు నల్లమల వెంకటేశ్వర రావు, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట రెడ్డి పాల్గొన్నారు. సమ్మేళనాన్ని టి టి డి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సమ్మేళనం లో గౌరవ అతిధి గా పాల్గొని ప్రసంగించిన నల్లమల ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం కోసం,నేల సారం పెంచడం కోసం అలాగే పర్యావరణ సమతుల్యాన్ని కాపాడి జీవ వైవిధ్యాన్ని పెంపొందించడానికి ప్రకృతి వ్యవసాయం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని రసాయనక సాగుకు స్వస్తి చెప్పి సేంద్రియ వ్యవసాయం వైపు మల్లాలని ఉభయ రాష్ట్రాల రైతులను కోరడం జరిగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు 8 గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో రెండు వేల మందికి మించి రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ నుండి పద్మశ్రీ అవార్డు గ్రహీత రైతు నేస్తం ఫోండేషన్ చైర్మన్ వై వెంకటేశ్వర రావు, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహకులు కోటపాటి గంగాధరం, టి నాగరాజు,మిల్లెట్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## కాంటూర్ సాకులు వద్దు..
## నిర్వాసితులందరికీ న్యాయం చేయాల్సిందే!

**కూనవరం మండల ముంపు గ్రామాలను ఒకే యూనిట్‌గా గుర్తించాలి సిపిఎం నేత మేకల నాగేశ్వరరావు డిమాండ్**



కూనవరం, ఏప్రిల్ 18: (నేటి శుభోదయం )పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో వేలాది కుటుంబాలను రోడ్డున పడేయడం అమానుషమని, కాంటూర్ లెక్కలతో సంబంధం లేకుండా కూనవరం మండలంలోని ముంపు గ్రామాలన్నింటికీ తక్షణమే పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం టేకుల బోరు సిపిఎం కార్యాలయం నందు నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఆయన ప్రభుత్వ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంటూర్ లెక్కల అశాస్త్రీయత వరదలు వచ్చినప్పుడు వరద కాంటూర్ లెక్కలు చూసి రాదని, పక్కపక్కనే ఉన్న గ్రామాల్లో ఒకరికి పరిహారం ఇచ్చి మరొకరిని విస్మరించడం వివక్షాపూరితమని ఆయన విమర్శించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిర్వాసితులకు మెరుగైన పునరావాసం మరియు నష్టపరిహారం అందించిన తర్వాతే ప్రాజెక్టు పనులు ముందుకు సాగనివ్వాలని స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడిని ప్రత్యేక యూనిట్‌గా గుర్తించి, ఎటువంటి 'కట్ ఆఫ్ డేట్' నిబంధనలు లేకుండా పరిహారం అందించాలి. త్యాగధనులను గౌరవించండి దేశాభివృద్ధి కోసం భూములిచ్చిన నిర్వాసితులను భిక్షగాళ్లలా చూడవద్దని, వారి హక్కులను కాపాడటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కనీస బాధ్యత అని గుర్తు చేశారు. ప్రభుత్వానికి హెచ్చరిక రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నిర్వాసితుల జీవితాలతో ఆడుకోవద్దని మేకల నాగేశ్వరరావు హెచ్చరించారు. ప్రభుత్వాలు తమ మొండి వైఖరిని వీడకుంటే, నిర్వాసితులందరినీ ఏకం చేసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని పిలుపునిచ్చారు. "కాంటూర్ సాకులు చెప్పి పరిహారంలో కోత విధిస్తే సహించేది లేదు. నిర్వాసితుల పక్షాన నిలబడటమే ఉద్యమిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పాయం సీతారామయ్య, మండల కార్యదర్శి బాబు బర్రయ్య, కర్నాటి శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు మడకం నాగమణి, బొగ్గ రామారావు బొగ్గ వెంకమ్మ అమ్మాజీ జయ సుధా, మండల నాయకులు నానుపల్లి వెంకటేశ్వరరావు, తాళ్లూరి శ్రీనివాసరావు, మడెం బాబురావు, ఆవుల ఉపేంద్ర, మురళి, కొన్నవరం టౌన్ శాఖ సెక్రెటరీ కొండ ఈశ్వర్, తెలగాని నాగరాజు బొగ్గ సుబ్బయ్య తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. పోలవరం నిర్వాసితుల సమస్య కేవలం ఆర్థికపరమైనది మాత్రమే కాదు, అది వేలాది గిరిజన, గిరిజనేతర కుటుంబాల మనుగడకు సంబంధించినది. అధికారులు, ప్రభుత్వం ఇప్పటికైనా క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహించి మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది

## ఘనంగా గ్రాడ్యుయేషన్
## రోజు మరియు అక్షర అభ్యాస కార్యక్రమం



యాడికి ఏప్రిల్ 18 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రం లోని బుగ్గ రోడ్డు యందు ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నంబరు 4 యందు ఈ రోజు శనివారం 5 వ తరగతి విద్యార్థులకు మండల విద్యాధికారి 2 సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించి , గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో నూతనముగా చేరిన విద్యార్థులకు సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించి అక్షర అభ్యాసము కార్యక్రమం నిర్వహణ మండల విద్యాధికారి చేతులు మీదుగా చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే మంచి అలవాట్లు నేర్చుకోవడం, తెలియని విషయాలు ఉపాధ్యాయులు ద్వారా తెలుసుకొని, మీ భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లో మంచి విశ్లేషణ తో కూడిన విద్య ను అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో అందించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక ప్రభుత్వం పిల్లల కు అనేక సౌకర్యాలు ఉచితంగా అందిస్తూ ఉంది, కావున తల్లిదండ్రులు ఈ విషయం గమనించి మీ పిల్లలను ప్రభుత్వపాఠశాల ల యందు చేర్పించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి 2 సీతారామాంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఉపాధ్యాయులు శైలజ కుమారి, రవీంద్ర, వరలక్ష్మీ, పద్మావతి, రంగస్వామి రెడ్డి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## సర్వజ్ఞ కళాశాల విద్యార్థులకు డిఐఈఓ అభినందనలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థాపించిన మొదటి సంవత్సరంలోనే చరిత్రను సృష్టిస్తూ, రికార్డు స్థాయి ఫలితాలను సాధించి, రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ స్థాయిలో నిలిచిన సర్వజ్ఞ జూనియర్ కాలేజీ విద్యార్థులను శనివారం డిఐఈఓ రవిబాబు అభినందించారు. సర్వజ్ఞ కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో టాప్ స్థానంలో నిలిచిన ఇంటర్ ప్రథమ సంవత్సరం క్రింది ప్రథమ విద్యార్థులను ఆయన అభినందించారు ఎం పిసి విభాగంలో :వై. వెన్నెల : 468/470, ఎస్ .సాయి మణికంట : 467/470, బి. తరుణ్ : 467/470,వై. అనితర : 467/470,జి. అనన్య వెంకట్ : 466/470, జి. జ్ఞాన దీప్తి : 466/470, వై. గీత మాధురి : 466/470 బైపిసి విభాగంలో : ఐ. సాయి విశ్వనాద్ : 437/440, జ్ఞాన ప్రసూనాశీబ : 435/440, ఎన్. అభినందిత : 434/440, విద్యార్థులకు ఆయన మెమెంటోలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ స్థాపించిన మొదటి ఏడాదిలో సర్వజ్ఞ కళాశాల విద్యార్థులు ఇంతటి అత్యున్నత ఫలితాలు సాధించటం ఖమ్మం జిల్లాకే గర్వకారణం అన్నారు. ఈ ఫలితాల కోసం కృషి చేసిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి ఫలితాలతో పాటు రేపటి భవిష్యత్తులో ఐఐటీ , జేఈఈ, నీట్ వంటి పరీక్షలలో కూడా సర్వజ్ఞ విద్యార్థులు విజయభేరి మోగిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పరిమిత సంఖ్యలో విద్యార్థులతో ఒక చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో అత్యున్నత శ్రేణి అధ్యాపక బృందంతో సర్వజ్ఞ కళాశాలను నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కళాశాల చైర్మన్ ఆర్ వి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఇంటర్ విద్యారంగంలో అనుభవం కలిగి, పరిమిత సంఖ్యలో విద్యార్థులతో సర్వజ్ఞ క్యాంపస్ నుండి సాధారణ విద్యార్థులతో సైతం అత్యున్నత ఫలితాలు సాధించామని, ఖమ్మం జిల్లా విద్యారంగంలోనే ఒక చరిత్రను సృష్టిస్తున్నామని చెప్పారు. అకడమిక్ డీన్, ఫిజిక్స్ ఫ్యాకల్టీ జనార్ధన్ మాట్లాడుతూ తమకున్న విశేష అనుభవంతో విద్యార్థులను క్రమ

## నేడు విజయవాడ శ్రీదుర్గా మల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాలలో జాతీయ తెలుగు సాహిత్య సదస్సు




విజయవాడ ఏప్రిల్ 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ లబ్బీపేట లోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో ఈనెల 19వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు జాతీయ తెలుగు సాహిత్య సదస్సు జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ జానపద అకాడమీ తొలి అధ్యక్షులు, కళారత్న పొట్లూరి హరికృష్ణ తెలిపారు. కృత్రిమ మేధస్సు అంటే కేవలం యంత్రాల విజ్ఞానం కాదని, అది మానవ మేధో శక్తి అపరిమిత ఊహలకు ఒక సాంకేతిక ప్రతిబింబమన్నారు. నాడు గంటంతో కావ్యం వ్రాసినా, మరునాడు కీబోర్డుతో అద్భుతాలు ఆవిష్కరించినా, నేడు కృత్రిమ మేధతోడై మానవ మేధో సంపత్తికి సరికొత్త దిశా నిర్దేశం చేస్తోందని . ఈ సాంకేతిక ప్రవాహంలో భాష , సాహిత్య , జానపద కళారూపాల పరిరక్షణే ధ్యేయంగా నిర్వహిస్తున్న జాతీయ తెలుగు సాహిత్య సదస్సుకు సభాధ్యక్షురాలుగా కర్నూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు ఉపన్యాసకురాలు డాక్టర్ వి. వింధ్యవాసినీ దేవి, సభాధ్యక్షులుగా రాజమహేంద్రవరములోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి మునిరత్నం నాయుడు , విశిష్ట అతిథులుగా శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేమూరి వెంకట సుబ్రహ్మణ్య కుమార్ ,ఆత్మీయ అతిథులుగా బెనారస్ హిందూ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు . డాక్టర్ భమిడిపాటి విశ్వనాథ, విజయవాడ అర్చక ట్రైనింగ్అకాడమీ పూర్వసంచాలకులు డాక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి, వరంగల్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠం, పీఠాధిపతి గడ్డం వెంకన్న లు వ్యవహరిస్తున్నారని పొట్లూరి హరికృష్ణ తెలిపారు. నేటి జాతీయ తెలుగుసాహిత్య సదస్సుకు డాక్టర్ కె వి ఎన్ డి వరప్రసాద్ , శ్రీవ్రత వాక్జరీ, ప్రవచన గార్గి డాక్టర్ అయినవోలు మంజుల , ఇందూ జగన్నాథ్ సభా సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారని పొట్లూరి హరికృష్ణ తెలిపారు. శిక్షణతో చదువులో తీర్చిదిద్దుతూ తీసుకున్న జాగ్రత్తల మూలంగానే ఈ విజయాలను సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగేంద్ర కుమార్, అకడమిక్ డీన్ జనార్ధన్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ విజయాలను సాధించిన సర్వజ్ఞ విద్యార్థులను అభినందించారు.

## చిన్నారి పునర్వికకు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్

**- లోకేశ్ సమక్షంలో హైదరాబాద్ రెయిన్‌బో ఆస్పత్రిలో ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు**

**- మంత్రి లోకేశ్, వైద్యులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన పునర్విక కుటుంబ సభ్యులు**



అమరావతి, హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: ఎస్ఎంఏ టైప్ -1తో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్విక అనే చిన్నారికి శనివారం వైద్యులు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ చేసినట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ విషయం తెలుపుతూ తాను ఇచ్చిన హామీ నెరవేరిందంటూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఈ చిన్నారికి ఇంజెక్షన్ కోసం రూ.16 కోట్లు అవసరమైన విషయం తెలిసిందే. దాతలు స్పందించి రూ.10 కోట్లు సమకూర్చగా చిన్నారి తల్లిదండ్రులు 'ఎక్స్'లో చేసిన అభ్యర్థనకు స్పందించిన మంత్రి నారా లోకేశ్ మిగతా రూ.6 కోట్లు సమకూర్చడం తన బాధ్యత అని ఆ కుటుంబానికి ఫిబ్రవరిలో హామీ ఇచ్చారు.

### -- మంత్రి లోకేశ్ చొరవతో

ఈ మేరకు విదేశాల నుంచి జోల్ జెన్ స్మా ఇంజెక్షన్‌ను లోకేశ్ తెప్పించగా ఆయన సమక్షంలోనే హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో పునర్వికకు వైద్యులు ఇంజెక్షన్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో 'నా హామీ నెరవేరింది. పునర్వికకు ఈ రోజు ఇంజెక్షన్ చేశారు. నూరేళ్లు జీవించు చిట్టి తల్లీ' అని పేర్కొంటూ మంత్రి

లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. తమ పాప ప్రాణాల్ని కాపాడేందుకు సాయం చేసిన మంత్రి నారా లోకేశ్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

### - పాప పునర్విక వివరాలివే

కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన సురేష్, పుష్పావతి దంపతుల కుమార్తె పునర్వికశ్రీ పేరు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. పునర్విక గత ఏడాది ఏప్రిల్ 12న జన్మించింది. పుట్టిన మూడు నెలల అనంతరం పాపలో కదలికలు లేకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. కోట్లలో ఒకరికి ప్రబలే ఎస్ఎమ్ఏ వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ వ్యాధి నివారణకు రూ.16 కోట్లు విలువ చేసే ఔషధం అవసరం.

### - ముందుకొచ్చిన దాతలు

చిన్నారి వైద్యసేవలకు దాతలు సహకరించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. నిత్యం పడుతున్న యాతనపై గత ఏడాది నవంబరులో వార్తా పత్రికలు, టీవీల్లో కథనం ప్రచురితమైంది. దీంతో పాప పరిస్థితి తెలుసుకున్న దాతలు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. వీటితో పాటు సామాజిక మాధ్యమాల్లో సైతం ఈ విషయం చక్కర్లు కొట్టడంతో ప్రజలు సైతం స్పందించి విరాళాలు సేకరించి ఇచ్చారు.



## ఘనంగా జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదిన వేడుకలు



కారంపూడి, ఏప్రిల్ 18, (నేటి శుభోదయ :మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిసి 4 చైర్మన్ పంగులూరి అంజయ్య టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి ప్రదాత,

నియోజకవర్గాన్ని అభివృద్ధి లో ముందంజలో నడిపిస్తున్న జననాయకుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. జన్మదిన వేడుకలను పునస్కరించుకొని మండలంలోని డ్వాక్రా యానిమేటర్లకు చీరల పంపిణీ చేశారు. పుట్టినరోజుని పునస్కరించుకొని కారంపూడి లోని వీర్ల అంకాలమ్మ దేవస్థానంలో , పేట సన్నెగండ్లలోని సింగరెట్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మునుగోటి సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు చప్పిడి రాము, యం.పీ.పీ బోల్నేడి శ్రీనివాసరావు, కారంపూడి మండల అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు తండ మస్తాన్ జానీ, కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, చిరుమామిళ్ల శ్రీను, కోదాటి ప్రభాకర్, ఎస్విఆర్ కృష్ణ, షేక్ నన్నేసా, దుర్గి మార్కెట్ యార్డ్ మెంబర్ కర్నాటి మహేష్, బాలు నాయక్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును

## మర్యాదపూర్వకంగా కలుసుకున్న టిడిపి యువ నేత పెందుర్తి అభిరామ్



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నద 'స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొనేందుకు నిడదవోలు నియోజకవర్గానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి. నారా చంద్రబాబు నాయుడుకి అపూర్వ స్వాగతం లభించింది. ఉభయ గోదావరి జిల్లాలకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, పార్టీ ప్రముఖులు పాల్గొని ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా రాజనగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి, స్వాగతం పలికారు. కొద్దిసేపు ఆయనతో ఆత్మీయంగా మాట్లాడారు. అభిరామ్ వెంట పలువురు సీనియర్ నేతలు, సన్నిహితులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించిన అగ్నిమాపక సిబ్బంది




గుడివాడ, ఏప్రిల్ 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) అగ్నిప్రమాదాలు జరిగే సమయంలో ప్రజలు అప్రమత్తం గా ఉండి ప్రమాదం నుంచి బయటపడే విధంగా ఆలోచన చేయాలని అగ్నిమాపక సిబ్బంది అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలల్లో భాగంగా శనివారం పరిశ్రమలకు, పెట్రోల్ బంక్ లుగ్యాస్ గోడౌన్ల లో అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా రామన్నపూడి గ్రామము లోని ఎస్. కే. ఎస్ బయో , ఇండియన్ ఆయిల్ బంక్, క్వాలిటీ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, గుడ్లవల్లేరు మండలం అరుణ భారత్ గ్యాస్, ఇండియన్ ఆయిల్ బంక్, గుడివాడ పట్టణంలోని ఆయిల్ బంక్స్, గ్యాస్ గోడౌన్ల లలో పని చేయుచున్న సిబ్బందికి, గుడివాడ అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమశీ లో అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ఎటునుండి తప్పించుకోవాలి డెమో ద్వారా అగ్నిమాపక పరికరాల వాటి వియోగము పై అవగాహన కల్పించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంపెనీ యజమాన్యం, పనిచేసే కార్మికులకు పాల్గొనియున్నారు. గుడ్లవల్లేరు మెయిన్ సెంటర్ లో ప్రజలకు అగ్నిప్రమాదాలు సంభవించినపుడు మంటలను ఎలా ఆర్పుట జరుగుతుందో ప్రయోగపూర్వకముగా తెలియజేసి ఫైర్ఎక్స్ టింగ్ విషర్స్ యొక్క వినియోగము చూపించడం జరిగిందన్నారు. ప్రజలకు అగ్నిప్రమాదలపై అవగాహన కల్పించి కరపత్రాలు, పోస్టర్స్ ను అతికించడం జరిగిందన్నారు.స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ను చేసిన అనంతరం మొక్కలు నాటామని అన్నారు.

## ఏపీలో ఇకపై 'ద్వితీయ ఇంటర్'కూ ఇంప్రూవ్మెంట్



అమరావతి, ఏప్రిల్ 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఇంటర్ విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇకపై ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థులు సైతం ఇంప్రూవ్మెంట్ రాసుకునేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉండగా.. ఇకపై ద్వితీయ ఇంటర్ విద్యార్థులూ తమ మార్కుల్ని మెరుగుపరుచుకొనేందుకు ఈ ఏడాది నుంచే అవకాశం కల్పిస్తున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి పి.రంజిత్ బాషా ఓ ప్రకటనలో వెల్లడించారు.ఇతర రాష్ట్రాల బోర్డుల్లో అమలులో ఉన్న ఇంప్రూవ్మెంట్ విధానాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం చర్చించి విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ద్వితీయ ఇంటర్ పాస్, ఫెయిల్ అయిన విద్యార్థులందరికీ ప్రథమ సంవత్సరం తరహాలోనే సబ్జెక్టుల వారీ ఉత్తమ మార్కుల విధానంతో 'ఒకే ప్రయత్నం'లో ఇంప్రూవ్మెంట్ అవకాశాన్ని ప్రభుత్వం అనుమతించిందని పేర్కొన్నారు. ఇటీవల ఇంటర్ ఫలితాలను ప్రకటించిన ఇంటర్బోర్డు అధికారులు మే 21వ తేదీ నుంచి జూన్ 4 వరకూ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షల నుంచే ఈ కొత్త విధానం అమలు చేయనున్నట్లు బోర్డు కార్యదర్శి రంజిత్ బాషా స్పష్టం చేశారు.గత నెలలో జరిగిన ఇంటర్ పరీక్షల్లో ద్వితీయ సంవత్సరం పాస్, ఫెయిల్ అయిన విద్యార్థులు పాస్ అయిన పేపర్లలో ఇంప్రూవ్మెంట్ కోసం హాజరు కావొచ్చన్నారు. ప్రతి పేపర్లో ఉత్తమ మార్కులనే పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఫెయిల్ అయిన అభ్యర్థులు తాము పాస్ అయ్యే వరకు ఫెయిలైన పేపర్లు రాసేందుకు ఎలాంటి పరిమితి లేదన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు ఎలాంటి ఇంప్రూవ్మెంట్ అవకాశం లేదని తెలిపారు. పరీక్ష ఫీజు రూ.600తో పాటు ఇంప్రూవ్మెంట్ పరీక్షకు ఒక్కో సబ్జెక్టుకు రూ.160 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ఫీజు చెల్లింపునకు ఏప్రిల్ 20 నుంచి 27 వరకు అవకాశం కల్పించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

# పునర్వికకు పునర్జన్మ

**- చిట్టి చెల్లెలు చిరునవ్వుల కోసం అన్నగా మంత్రి నారా లోకేష్ అలుపెరుగని కృషి**

**- రూ.16 కోట్ల ఖరీదైన జోల్ జెన్ స్మా ఇంజెక్షన్ విదేశాల నుంచి తెప్పించేందుకు లోకేష్ సాయం**

**- మంత్రి నారా లోకేష్ సమక్షంలో హైదరాబాద్ రెయిన్ బో ఆసుపత్రిలో ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు**

**- నెటిజన్లు, ప్రజల ప్రార్థనలు-సహాయం ఫలించేందుకు అన్నగా అండగా నిలిచిన లోకేష్**

**- పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి లోకేష్, వైద్యులు, ప్రజలకు కుటుంబసభ్యుల కృతజ్ఞతలు**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: కొన్ని నెలల క్రితం మీడియా-సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా --సేవ్ పునర్విక పునర్వికను కాపాడుకుందాం. అంటూ లక్షల హృదయాలు స్పందించాయి. చేతనైన సాయం చేశాయి. చేయలేని వారు ప్రార్థించారు. ఇంజెక్షన్ కోసం వెల్లువలా విరాళాలు వచ్చాయి. ఇంకా చిన్నారి చిరునవ్వులు వెలగాలంటే 6 కోట్లు కావాలి. అప్పుడే అందింది మంత్రి నారా లోకేష్ రూపంలో ఆపన్నహస్తం. ఇంకా ఎంత అవసరమైతే అంతా తానే సమీకరిస్తానని, అన్ని విధాలా అండగా ఉంటానని పునర్విక తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి చిట్టి చెల్లెలు చిరునవ్వుల కోసం అన్నగా అన్నీ తానై వ్యవహరించిన నారా లోకేష్. పునర్వికకు పునర్జన్మను ప్రసాదించే చికిత్సకు సాయం అందించారు. విదేశాల నుంచి రూ.16 కోట్ల ఇంజెక్షన్ తెప్పించేందుకు సహకరించారు. ఇంజెక్షన్ వేసేటప్పుడు చిన్నారి పునర్విక చెంతనే ఉన్నారు. సాయం అందించిన లక్షలాది మంది ప్రార్థనలు ఫలించాయి. పునర్జన్మ పొందిన పునర్విక అన్నయ్య లోకేష్ చేతుల్లోంచి బోసినవ్వులు చిందిస్తోంది. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ వ్యాధితో బాధపడుతున్న పునర్వికకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండతో పునర్జన్మ లభించింది. ఇంజెక్షన్ ను అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు మంత్రి నారా లోకేష్ చేసిన సాయంతో పునర్విక ప్రాణాలు నిలిచాయి. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని రెయిన్ బో పిల్లల ఆసుపత్రిలో ఈ ఉదయం మంత్రి నారా లోకేష్ సమక్షంలో వైద్యులు అమెరికా నుంచి తీసుకువచ్చిన జోల్ జెన్ స్మా అనే జీన్ థెరపీ ఇంజెక్షన్ ను చిన్నారికి ఇచ్చారు.

అనంతరం మంత్రి లోకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారి ఏడుస్తుండటంతో కొద్దిసేపు ఎత్తుకుని లాలించారు. చిన్నారిని కాపాడటం తన బాధ్యత అని, అన్ని విధాలా అండగా ఉంటానని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. లక్షలాది మంది ఆశీస్సులతో పునర్విక ప్రాణాలు కాపాడుకోగలిగామని లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు.

### - రూ.16 కోట్ల ఇంజెక్షన్ ఒక్కటే మార్గం

కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన ఏడాది వయసున్న పునర్విక ప్రాణాంతకమైన వెన్నెముక కండరాల క్షీణత అనే వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి తండ్రి జంపాల మంగళ సురేష్ కుమార్ క్షవర వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పునర్విక జన్మించి ఆరు నెలలలైనా శరీరం కదిలించకపోవడంతో కర్నూలులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. కర్నూలు వైద్యుల సలహా మేరకు చిన్నారిని హైదరాబాద్ లోని రెయిన్ బో చిన్నపిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు. పునర్వికకు అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ సోకిందని, చిన్నారిని రక్షించుకునేందుకు ఉన్న ఏకైక మార్గం రూ.16 కోట్ల ఖరీదైన జోల్ జెన్ స్మా అనే ఒకసారి మాత్రమే ఇచ్చే జీన్ థెరపీ ఇంజెక్షన్ అని వైద్యులు తెలిపారు.

### - ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్

ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో చిన్నారి తల్లిదండ్రులు సురేష్ కుమార్, పుష్పావతి ఈ ఏడాది జనవరి నుంచి దాతల సాయం కోరారు. పునర్వికను కాపాడాలంటూ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రతిఒక్కరూ స్పందించి మానవత్వం చాటుకున్నారు. ఫిబ్రవరి నాటికి విరాళాల ద్వారా రూ.10 కోట్ల వరకు సమకూరాయి. సాయం కోసం ఎక్స్ ద్వారా చిన్నారి తల్లిదండ్రులు మంత్రి లోకేష్ ను విజ్ఞప్తి చేశారు. ఆపదలో అండగా నిలిచే మంత్రి నారా లోకేష్.. పునర్విక ఆరోగ్య పరిస్థితిపై తక్షణమే స్పందించారు. పునర్విక బాధ్యత తీసుకుంటానని, చిన్నారిని కాపాడతామని హామీ ఇచ్చారు. దీంతో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.

### - ఇంజెక్షన్ కోసం మంత్రి లోకేష్ నిరంతర పర్యవేక్షణ

అమెరికా నుంచి ఖరీదైన ఇంజెక్షన్ ను త్వరితగతిన హైదరాబాద్కు రప్పించే పనిని తన సిబ్బంది ద్వారా నిరంతరం లోకేష్ పర్యవేక్షించారు. ప్రముఖ ఔషధ కంపెనీ నోవార్టిస్, రెయిన్ బో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యులను సమన్వయ పరిచారు. వైద్య పత్రాలు, ఒప్పందాలు పూర్తిచేయడం, ప్రభుత్వ ధృవపత్రాలు, వినతులు తయారీ, చెల్లింపులు, రవాణా అంశాల్లో సహాయ సహకారాలు అందించారు. పునర్విక చికిత్సలో ఎలాంటి ఆలస్యం జరగకుండా మంత్రి లోకేష్ చేసిన కృషితో నిండు ప్రాణాలు నిలిచాయి.

### - ఇది పునర్జన్మే

తాము పునర్వికకు జన్మనిస్తే మంత్రి నారా లోకేష్, మానవతాహృదయాల స్పందనతో పునర్జన్మ లభించిందని తల్లిదండ్రులు మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ చేసిన సాయాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకుంటామని భావోద్వేగంతో చెప్పారు. తమ చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడేందుకు సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులోనూ అన్ని విధాలా అండగా ఉంటానని లోకేష్ భరోసా ఇచ్చారని తెలిపారు. వైద్యం అందించిన డాక్టర్లు, స్పందించిన ప్రతి హృదయానికి, ప్రార్థించిన ప్రతీ ఒక్కరికీ, సాయం అందించిన ప్రతీ ఒక్కరికీ నమస్కారాలు తెలియజేశారు పునర్విక తల్లిదండ్రులు.

# మున్నూరుకాపుల జనాభాను తగ్గించడం, రాజకీయంగా, సామాజికంగా అణచివేసే కుట్రే

**ఈ తీరును తీవ్రంగా ఖండించిన మున్నూరు కాపు ఎంపీలు, సీనియర్ నేతలు, ప్రముఖులు**

**- రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మున్నూరుకాపు కుల గణన పూర్తి తప్పుల తడక అని ఆగ్రహం**

**- కుల జనాభాను తగ్గించిన కుట్రలపై మున్నూరు కాపులు పోరాడాలని పిలుపు**

**- కోకాపేటలో భవన నిర్మాణాన్ని వేగవంతం చేద్దాం, మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందామని నిర్ణయం**



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: మున్నూరు కాపులను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అణచివేసేందుకు ప్రభుత్వ స్థాయిలోనే కుట్రలు ప్రారంభమయ్యాయని, వీటిని తక్షణమే తిప్పికొట్టకపోతే కుల సమాజ ఉనికికే ప్రమాదం అని అన్ని పార్టీల మున్నూరుకాపు నేతలు స్పష్టం చేశారు.తమ హక్కులను కాపాడుకునేందుకు, తమ మీద జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనేందుకు,పార్టీలు భావజాలాలకు అతీతంగా, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సమాజమంతా ఐక్యం కావలసిన అత్యవసర పరిస్థితి తలెత్తిందని, రాజకీయంగా, సామాజికంగా అణచివేయడానికి,ఆధిపత్య పాలక వర్గాలనుండి, మున్నూరుకాపుల మీద జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడులను, వివక్షపూరిత ధోరణులను తీవ్రంగా తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని కుల పెద్దలు స్పష్టం చేశారు. ఈ మేరకు బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ పటేల్,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పటేల్,బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పటేల్ , పీసీసీ మాజీ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు వీ. హనుమంత రావు పటేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ పటేల్ తదితర ప్రముఖులతో మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు సమావేశమయ్యారు.కాగా,గత ప్రభుత్వం మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం కోకాపేటలో 5, ఎకరాల భూమి కేటాయించిన విషయం తెలిసిందే. మున్నూరుకాపు ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ స్థలంలో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆర్థిక వనరులు తదితర సమన్వయలోపాల కారణంగా పనులు ఆలస్యమ వుతున్న నేపథ్యంలో భవన నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యుల ఆధ్వర్యంలో రెండు రోజుల ఢిల్లీ పర్యటన జరిగింది. ఈ సందర్భంగా మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయడంతో పాటు, కులం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం గురించి సవివరంగా చర్చించారు. త్వరలో కుల పెద్దలు శ్రేయోభిలాషులు, దాతలు తదితరులతో సమావేశమై భవన నిర్మాణం పనులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అందుకోసం అవసరమయ్యే, వనరుల సమీకరణ సహా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారని ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు ప్రకటించారు. అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన కుల జనాభాలో మున్నూరు కాపుల సంఖ్యను అత్యంత తక్కువ చేసి చూపించడం దారుణమని సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తగ్గించి చూపడం యాదృచ్ఛికంగా జరిగింది కాదని, మున్నూరు కాపులను సామాజికంగా, రాజకీయంగా అణగదొక్కడానికే కుట్ర పూరితంగా జరిగిన పరిణామమని.. చర్చ సందర్భంగా కుల పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస అవగాహన, పరిజ్ఞానం లేకుండా, వాస్తవాలను గ్రహించకుండా,పరిగణలోకి తీసుకోకుండా మున్నూరు కాపుల సంఖ్యను తగ్గించి మూడు శాతంగా చూపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించారు. ఇందుకు సంబంధించి తక్షణమే కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపు సమాజాన్ని ఐక్యం చేసి హక్కులను కాపాడుకునే దిశగా పోరాటాలకు పిలుపునివ్వాలని నిర్ణయించారు. హైదరాబాద్ లో సమావేశమై ఇందుకు సంబంధించిన కార్యాచరణను ప్రకటించనున్నట్లు మున్నూరు కాపు సంఘం, ట్రస్ట్ ఫౌండేషన్ స్పష్టం చేసింది. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో మున్నూరుకాపు ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రౌతు కనకయ్య పటేల్, సభ్యులు మంగళారపు లక్ష్మణ్ పటేల్,పన్నాల విష్ణువర్ధన్ పటేల్,రమేష్ హజారి పటేల్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్,నాయకులు ఇసంపల్లి వెంకన్న పటేల్, కాశెట్టి కుమార్ పటేల్ ఆవుల రామారావు పటేల్,వెంగళ రమేష్,ప్రముఖ మ్యూజిషియన్ సామల వేణు,మహిళా నేతలు కొణతం దీపిక, ఆకుల శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే తొలిసారిగా ఏలూరులో సేంద్రియ ఆహార ఉత్పత్తులు మెగా మేళా ఏర్పాటు రైతులకు శుభపరిణామం

**- సేంద్రియ ఆహార అలవాట్లను చేసుకుని మనమంతా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, పకృతి వ్యవసాయ రైతులకు అండగా నిలవాలి**




ఏలూరు, నేటి శుభోదయ ::: స్థానిక డిసియంయస్ ఫంక్షన్ హాలులో శనివారం రాష్ట్రంలోనే మొదటగా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు తొలిరోజు మెగా మేళాను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టరుతో పాటు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, డిసియంయస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న) పాల్గొన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలు 80 మంది ఆర్గానిక్ వ్యవసాయ రైతులు, 180 రకాలు ఉత్పత్తులు, 50 స్టాల్స్ ను పరిశీలించి, రైతులు, డ్వాక్రా మహిళలు, వినియోగ దారులతో మాట్లాడారు. దేశీయ బియ్యం 8 రకాలు ఉంచిన రథచక్రాన్ని పరిశీలించారు. సెల్ఫీ పాయింటు దగ్గర జిల్లా కలెక్టరు సెల్ఫీ ఫోటో దిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖలు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించినప్పుడు, జిల్లాలో ఆర్గానిక్ వ్యవసాయ రైతులు ఉత్పత్తులతో మెగా మేళా నిర్వహించాలని ఆలోచన వచ్చిందని అన్నారు. ఈ రోజు అందరి సహకారంతో ఆర్గానిక్ మెగా మేళాను ప్రారంభించుకోవడం నాకు ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలిగిందని అన్నారు. రాష్ట్రానికి ఆదాయంతో పాటు రైతులకు కూడా ఆదాయం పెరగాలని, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలు వినియోగించుకుని మంచి ఆరోగ్యంతో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ఈ రోజు కార్యరూపం దాల్చిందని అన్నారు. ఏలూరు జిల్లా ఆర్గానిక్ వ్యవసాయ రైతులు ఉత్పత్తులను ప్రోత్సహించి, వారికి అండగా ఉండవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సేంద్రియ సహజ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం మెగా మేళా యొక్క ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. రైతులకు నేరుగా వినియోగదారులతో సంబంధం కల్పించడం మరియు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన కల్పించడం అన్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని, రైతులు ఉత్పత్తులను నేరుగా వినియోగ దారులకు విక్రయించే వేదిక అన్నారు. ఏలూరు పట్టణ ప్రజలు అందరూ ఆహ్వానితులేనని అన్నారు. వివిధ శాఖలు అధికారులు, ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులను, బంధువులను, స్నేహితులను ఈ మెగా మేళాకు తీసుకురావాలని, తమకు నచ్చినవి కొనుగోలు చేసుకుని రైతులకు భరోసానిద్దామని అన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ప్రోత్సాహంతో ఆర్గానిక్ వ్యవసాయ రైతులు ఉత్పత్తులు మెగా మేళాను రాష్ట్రంలోనే తొలిసారిగా మన జిల్లాలో ప్రారంభించుకోవడం శుభదినం అన్నారు. జిల్లాలో మొక్కజొన్న రైతులు చాలా నష్టపోతున్నారని అతి తక్కువ ధరలకే దళారులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి మొక్కజొన్నకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరును కోరారు. ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు వలన మనకు ఆరోగ్యాన్ని ఇవ్వటమే కాకుండా క్యాన్సర్ రోగాన్ని దూరం చేస్తుందని అన్నారు. తొలకరి జల్లు నాటికి రైతులకు, ఉద్యోగులకు, ప్రజలకు సబ్సిడీపై ఆకు, కూరగాయలు విత్తనాలను అందించాలని సూచించారు. వారికి ఉన్న కొద్దిపాటి స్థలంలో గాని బిల్డింగులు పైన గాని ఆకు, కూరగాయలు పండించుకుంటారని, దీని వలన చక్కని ఆరోగ్యం, డబ్బు ఆదా, మనకు ఎంతో సంతృప్తి కలుగుతుందని అన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు ప్రజలు వినియోగించు కునేలా, రైతులు ప్రోత్సహించడం కోసం మెగా మేళా రెండు రోజులు ఏర్పాటు చేసుకునుట అభినందనీయమని అన్నారు. మంచి కార్యక్రమంలో నేనుకూడ పాల్గొనడం నాకు ఎంతగానో సంతోషం కలిగిందని అన్నారు. ఇటువంటి కార్యక్రమం మన జిల్లాలో ఏర్పాటు చేసుకునుట రాష్ట్రానికే ఏలూరు జిల్లా ఆదర్శంగా ఉందని అన్నారు. రానున్న కాలంలో జిల్లాలో ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు మరింత ప్రోత్సహించి, ఆరోగ్య ఏలూరు జిల్లాగా కలిసికట్టుగా కృషిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి యస్.కె.హమీబ్ భాషా, ఏపి యంఐపి పిడి డా.యస్. రామ్మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజా నాయక్, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మీ, పకృతి వ్యవసాయ జిల్లా మేనేజరు బి.వెంకటేష్, మెప్మా పిడి యం.రాజబాబు, డిసివో అరిమిల్లి శ్రీనివాస రావు, ఏపీ ఎన్జీవోస్ జిల్లా ప్రెసిడెంటు చోడగిరి శ్రీనివాసరావు, ఏయంసి చైర్మన్లు మామిళ్ళపల్లి పార్థసారథి, గారపాటి రామ సీత, తహశీల్దారు కె.గాయత్రీ దేవి, బిఆర్ సి అసోసియేషన్ కన్వీనరు బి.జె.కె. మురళీధర్, వివిధ శాఖలు అధికారులు, ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు రైతులు, వినియోగదారులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.) 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొనేందుకు నిడదవోలు నియోజకవర్గానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి. నారా చంద్రబాబు నాయుడుకి అపూర్వ స్వాగతం లభించింది. ఉభయ గోదావరి జిల్లాలకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, పార్టీ ప్రముఖులు పాల్గొని ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కమిటీ నివాహకులు మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, టిడిపి జిల్లా అధ్యక్షులు, రుడా చైర్మన్, బొడ్డు వెంకటరమణ చౌదరి, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, రాజనగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి, ఘన స్వాగతం పలికారు. కొద్దిసేపు ఆయనతో ఆత్మీయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రామవరప్పాడు, ప్రసాదంపాడు సచివాలయ ఆకస్మిక తనిఖీ

### సిబ్బంది నిర్లక్ష్యం పట్ల ఆగ్రహించిన ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆగ్రహం

విజయవాడ, ఏప్రిల్ 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌లలో సచివాలయాల పనితీరు, సిబ్బంది గైర్హాజరు, ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యంపై ప్రజల నుండి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శనివారం రామవరప్పాడు-1, 2, 3, ప్రసాదంపాడు-2 సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ తనిఖీలలో సచివాలయ వ్యవస్థలోని లోపాలను ఆయన గుర్తించారు. తనిఖీ సమయంలో పలువురు సిబ్బంది విధులకు గైర్హాజరు కావడాన్ని ఎమ్మెల్యే గమనించారు. సెలవులో ఉన్నవారు మాన్యువల్ రిజిస్టర్ నమోదు చేసినప్పటికీ, ఆన్లైన్ సిస్టమ్ లో ఎందుకు నమోదు చేయలేదని అధికారులను నిలదీశారు. ముఖ్యంగా విజిటర్స్ రిజిస్టర్, మూవెంట్ రిజిస్టర్, ఇన్‌వర్డ్, అవుట్‌వర్డ్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని సచివాలయాల్లో విజిటర్స్ రిజిస్టర్ అసలు లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. కేవలం 2,300 ఓట్లు ఉన్న గూడవల్లి వంటి చిన్న గ్రామాల్లో 10 మంది సచివాలయ సిబ్బంది ఉండగా, దాదాపు 23,000 ఓట్లు, 50,000 జనాభా ఉన్న రామవరప్పాడు వంటి పెద్ద గ్రామాలకు కేవలం 2530 మంది సిబ్బంది మాత్రమే ఉండటాన్ని ఎమ్మెల్యే తప్పుబట్టారు. జనాభా



ప్రాతిపదికన సిబ్బందిని హేతుబద్ధీకరించేలా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. 50,000 జనాభా ఉన్న ఈ ప్రాంతంలో ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా లేదని, వెలగలేరు వంటి చిన్న పల్లెటూర్లలో పీహెచ్‌సీ ఉండగా, ఇంత పెద్ద జనాభా ఉన్న రామవరప్పాడు ప్రాంతంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇక్కడ వెంటనే పీహెచ్‌సీ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. రామవరప్పాడు-2 సచివాలయం నిర్వహిస్తున్న అద్దె భవనం అస్తవ్యస్తంగా ఉందని, పెచ్చులు ఊడిపోయి ప్రమాదకరంగా మారిందని ఎమ్మెల్యే మండిపడ్డారు. నెలకు రూ. 15,000 అద్దె చెల్లిస్తున్నప్పటికీ, ప్రజలు కూర్చోవడానికి కూడా స్థలం లేకపోవడంపై విస్మయం వ్యక్తం చేశారు. ఆగిపోయిన సచివాలయ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని, త్వరలోనే కొత్త భవనాల్లోకి మారుస్తామని చెప్పారు. మార్చి నెలలో రామవరప్పాడు సచివాలయం-2లో కేవలం 38 మందికి, మరో రెండు సచివాలయాల్లో 28, 35 మందికి మాత్రమే సేవలు అందించడంపై ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వేల సంఖ్యలో జనాభా ఉన్న చోట ఇంత తక్కువ మందికి సేవలు అందడం అంటే సిబ్బంది ప్రజలకు అందుబాటులో లేరని అర్థమవుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రతి సచివాలయానికి ఒక ఇంజనీర్‌ను కేటాయించడం వల్ల ఎటువంటి ఉపయోగం లేదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. గతంలో మండలానికి ఒక ఇంజనీర్ ఉన్నప్పుడే పనులు మెరుగ్గా సాగేవని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి ఆస్తిలా ఉండాలి తప్ప, కేవలం సమస్యలకు సాక్షులుగా మిగిలిపోకూడదని అన్నారు. నిబంధనల ప్రకారం రిజిస్టర్లు నిర్వహించని వారికి మెమోలు జారీ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వచ్చే వారం విజయవాడ రూరల్ మండలంలోని 9 గ్రామాల్లోని మొత్తం 21 సచివాలయాల సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. విజిటర్స్ రిజిస్టర్, సర్వీస్ రిజిస్టర్లను కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. సంక్షేమ పథకాల కోసం ప్రజలు తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచిస్తూ, నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## ఇంద్రకీలాద్రిపై ముమ్మరంగా శాస్త్రవేత్తల పరిశీలన
## 'లైవ్ డెమో' ద్వారా పరీక్షల పనితీరును వీక్షించిన ఈవో



విజయవాడ, ఏప్రిల్ 18 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రి కొండ చరియల పటిష్టతపై అధ్యయనం చేస్తున్న బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ శాస్త్రవేత్తల బృందం శనివారం క్షేత్రస్థాయిలో కీలక పరిశీలనలు జరిపింది. సైంటిస్ట్ ప్రసన్న జైన్ నేతృత్వంలోని బృందం, ఆలయ కార్యనిర్వహణాధికారి వీకే శీనా నాయక్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఇంద్రకీలాద్రిలోని వివిధ ప్రాంతాలను సందర్శించింది. ముందుగా ఓం టర్నింగ్ సమీపంలోని కొండ చరియలను, అలాగే ఘాట్ రోడ్ మొదటి మలుపు వద్ద ఉన్న ప్రమాదకర ప్రాంతాలను బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు తాము ఉపయోగిస్తున్న అత్యాధునిక సాంకేతిక పరికరాల పనితీరును ఈవో కి వివరించారు. కొండ చరియల్లో ఉన్న మట్టి శాతం, తేమ, రాళ్ల పటుత్వాన్ని ఈ పరికరాలు ఏ విధంగా లెక్కిస్తాయో 'లైవ్ డెమో' ద్వారా చూపించి, ఆ ఫలితాలను వివరించారు. అనంతరం బృందం హెడ్ వాటర్ వర్క్స్ ఎదురుగా ఉన్న కొండపైకి కాలినడకన ఎక్కి, ప్రతిపాదిత 'రెండవ ఘాట్ రోడ్' మార్గంలో రాతి, మట్టి నమూనాలను పరీక్షించింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో శీనానాయక్ మాట్లాడుతూ ఈ సర్వే యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సర్వే నివేదిక కేవలం భక్తుల భద్రత కోణంలోనే కాకుండా, భవిష్యత్తులో ఇంద్రకీలాద్రిపై చేపట్టబోయే ప్రతి అభివృద్ధి పనికి ఒక 'బ్లూ ప్రింట్' లాగా ఉపయోగపడుతుందని ఈవో స్పష్టం చేశారు. ప్రఖ్యాత కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన చీ×=వీ ఆధ్వర్యంలో పూర్తి శాస్త్రీయతతో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. ఇంద్రకీలాద్రి చరిత్రలో తొలిసారిగా జరుగుతున్న ఈ సమగ్ర అధ్యయనం, కొండ భద్రతను కాపాడుతూనే ఆధ్యాత్మిక క్షేత్ర ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేసేలా బృహత్తర నిర్మాణాలకు మార్గం సుగమం చేస్తుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ నిపుణుల పర్యవేక్షణలో జరుగుతున్న ఈ సర్వే ద్వారా వచ్చే నివేదిక ఆధారంగా, ఇంద్రకీలాద్రిని అత్యంత సురక్షితమైన, సుందరమైన యాత్రా స్థలంగా తీర్చిదిద్దేందుకు దేవస్థానం అన్ని చర్యలు తీసుకోనుందని తెలిపారు.

## శ్రీవాణి నిధులతో 5000 ఆలయాలు

- రెండేళ్లలో పూర్తికి ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశం
- ఆలయాల్లో తిరుమల తరహాలో అన్నప్రసాద వితరణ చేయాలన్న సీఎం
- దేవాదాయ భూముల రక్షణకు బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ వినియోగించాలని ఆదేశం



అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: రాష్ట్రవ్యాప్తంగా శ్రీవాణి నిధుల వినియోగంతో 5 వేల దేవాలయాలను రాబోయే రెండేళ్లలో పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ ఆలయాల నిర్మాణ పనుల పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఒక రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో దేవాదాయ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ " శ్రీవాణి నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలు నిర్మించాలని గతంలోనే నిర్ణయించాం. ఈ ఆలయాల నిర్మాణ బాధ్యత జిల్లా యంత్రాంగానికి అప్పగించాలని ఆలోచన చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గంలో 25-30 వరకూ ఆలయాలను నిర్మించే అవకాశం ఉంటుంది. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని ఆలయాల నిర్మాణాన్ని చేపట్టాలి. వారి నుంచి ప్రతిపాదనలు తీసుకుని నిర్మాణం చేపట్టండి. ఆలయాల నిర్మాణానికి సంబంధించి మూడు రకాల డిజైన్లతో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మించాలి. వీటి నిర్మాణానికి సంబంధించి త్వరితగతిన అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ప్రతీ దేవాలయానికీ ప్రహరీ నిర్మాణం చేపట్టాలి. "అని సీఎం స్పష్టం చేశారు.

### - పవిత్రతతో పాటు పారిశుద్ధ్యమూ ముఖ్యం

"రాష్ట్రంలోని 22 ప్రముఖ దేవాలయాలకు మాస్టర్ ప్లాన్లు రూపొందించాలి. ఇప్పటి వరకు సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, పెనుగంచిప్రోలు, శ్రీకాళహస్తి, కాణిపాకం దేవాలయాలకు మాస్టర్ ప్లాన్లు సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన దేవాలయాలకు కూడా మాస్టర్ ప్లాన్‌లను త్వరితగతిన రూపొందించాలి. ఈ మాస్టర్ ప్లాన్ ల ద్వారా భక్తులకు మెరుగైన సదుపాయాలు, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, నివాస సౌకర్యాలు, పరిశుభ్రత వంటి అంశాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలి. దేవాలయాల్లో పవిత్రతతో పాటు పారిశుధ్యానికి ప్రాధాన్యమివ్వాలి. దేవుణ్ణి దర్శించుకోవడానికి వచ్చే భక్తులు భక్తి భావంతో దర్శనం చేసుకునే వాతావరణం ఉండేలా చేయడంతో పాటు ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే భక్తులు సంతృప్తితో తిరిగి వెళ్తారు. గతంతో పోల్చుకుంటే రాష్ట్రంలోని దేవాలయాలకు భక్తుల సందర్శన పెద్ద ఎత్తున పెరుగుతోంది. ప్రధాన దేవాలయాల్లో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. 2025-26 సంవత్సరంలో శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయాల్లో 1.20 కోట్లకు పైగా భక్తులు దర్శించుకున్నారు. శ్రీకాళహస్తిలో 83.88 లక్షలు, సింహాచలంలో 65.48 లక్షలు, అన్నవరంలో 57.87 లక్షలు, ద్వారకా తిరుమలను 55.15 లక్షల మంది భక్తులు సందర్శించారు. దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖపైనే ఉంది. భక్తులకు తాగు నీటి సౌకర్యం మొదలుకుని అన్నదానం వరకు అన్ని రకాల సేవలను అందించాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

### - తిరుమల తరహాలో అన్న ప్రసాద వితరణ చేపట్టాలి

"రాష్ట్రంలోని 111 దేవాలయాల్లో అన్న ప్రసాదాన్ని అందిస్తుంటే 65 దేవాలయాల్లో నిత్యాన్నదానం అందిస్తున్నాం. తిరుమల తరహాలోనే ఇతర దేవాలయాల్లోనూ అన్న ప్రసాదం అందించాలి. ప్రస్తుతం రాష్ట్రంలోని దేవాలయాల్లో రోజుకు సుమారు 80 వేల మంది భక్తులకు అన్న ప్రసాదం అందుతోంది. దీని కోసం ఏడాదికి రూ. 157.85 కోట్లు వ్యయం అవుతోంది. ఆయా దేవాలయాల్లో పాకశాలల్లో పని చేసే వారికి శిక్షణ ఇప్పించాలి. దేవాలయాల అభివృద్ధికి కామన్ గుడ్ ఫండ్ ద్వారా జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. నిర్దిష్టమైన గడువులోగా సీజీఎఫ్ నిధులతో చేపట్టే దేవాలయాల నిర్మాణాలను పూర్తి చేయాలి. అన్ని ప్రధాన ఆలయాల్లో వాట్సాప్ ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. అన్ని రకాల సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలి. అన్ని ఆలయాలకూ ప్రత్యేక వెబ్‌సైట్లు రూపొందించాలి. సమగ్ర వివరాలతో డ్యాష్‌బోర్డ్ కూడా అందుబాటులోకి తీసుకురావాలి. ఆగమ సలహా మండలి, ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్, స్టాండింగ్ కౌన్సిల్ నియామకాన్ని త్వరితగతిన చేపట్టండి. ఇంకా పెండింగులో ఉన్న దేవాలయాల పాలక మండళ్లను వెంటనే నియమించాలి."అని సీఎం సూచించారు.

### - దేవాలయాల సమీప ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి

"ఆధ్యాత్మిక టూరిజం ప్రమోట్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అన్ని దేవాలయాల వద్ద వసతి సౌకర్యాలు మెరుగవ్వాలి. ప్రముఖ దేవాలయాలు ఉన్న ప్రాంతాలన్నీ అభివృద్ధి జరిగేలా చూడాలి. దీని కోసం టెంపుల్ టౌన్ డెవలప్‌మెంట్ ప్లాన్ సిద్ధం చేయాలి. భక్తుల రద్దీ నియంత్రణ విషయంలో టీటీడీ అనుసరిస్తున్న విధానాన్ని అధ్యయనం చేయండి. కేవలం భద్రత ఆధారంగా కాకుండా సంప్రదాయం ప్రకారం దేవాలయాల్లో నిబంధనలు ఉండాలి. దేవాదాయ భూముల రక్షణకు బ్లాక్ చైన్ టెక్నాలజీని వినియోగించాలి. దేవాదాయ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి. ఈవోలు బదిలీపై వెళ్లే సమయంలో కొత్తగా వచ్చే అధికారులకు ముఖ్యమైన వివరాలను అందించి వెళ్లాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్న ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి కుటుంబం



విజయవాడ, ఏప్రిల్ 18 (నేటి శుభోదయ):- రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కుటుంబ సమేతంగా ఇంద్రకీలాద్రి పై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ వారిని శనివారం దర్శించుకున్నారు. అర్చకులు, వేదపండితులు ఆలయ కార్యనిర్వహణాధికారి వికె శీనానాయక్ ఆధ్వర్యంలో మంత్రికి స్వాగతం పలికారు. శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం మంత్రి జన్మదినం సందర్భంగా వేదపండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శీనానాయక్ అమ్మవారి చిత్ర పటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకరబాబు, ఉప ప్రధాన అర్చకులు బి. శంకర శాండిల్య తదితరులు పాల్గొన్నారు.


## విజయవాడ పశ్చిమలో కేశినేని చిన్ని 'ప్రజాదర్బార్'కు జననీరాజనం



విజయవాడ, ఏప్రిల్ 18 (నేటి శుభోదయ):- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాదర్బార్' కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం 42వ డివిజన్ పరిధిలో నిర్వహించిన 18వ ప్రజాదర్బార్కు బాధితులు, సామాన్య ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎంపీ చిన్ని ప్రాతినిధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధులు,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, ఉమ్మడి కృష్ణా జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రజాదర్బార్‌లో ప్రధానంగా నివేశన స్థలాలు, రేషన్ కార్డులు, సామాజిక పింఛన్లు, డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాలపై ప్రజలు పెద్ద ఎత్తున వినతి పత్రాలను అందజేశారు. వినతులు స్వీకరించిన అనంతరం అతిథులు అక్కడికక్కడే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా, సకాలంలో పరిష్కారం చూపాలంటూ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ మాట్లాడుతూ "ఎంపీ కేశినేని చిన్ని అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడు, సామాన్యుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ 18 ప్రజాదర్బార్‌లను నిర్వహించడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం" అని పేర్కొన్నారు. అనంతరం ఎం.ఎస్. బేగ్ మాట్లాడుతూ "విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై ఎంపీ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలు తమ ఫిర్యాదుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, అధికారులే ప్రజల వద్దకు వచ్చేలా ఈ వేదికను తీర్చిదిద్దారు" అని కొనియాడారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన ప్రజలు తమ గోడు వినేవారు దొరికారని సంతోషం వ్యక్తం చేస్తూ, ఎంపీ చిన్నికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ౦ఎ సీనియర్ నాయకులు కామ దేవరాజ్, క్లస్టర్ వై రామయ్య ,బీసీ సెల్ ప్రెసిడెంట్ శివాజీ ముదిరాజ్, తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి పితాని పద్మ , మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సయ్యిద్ అలీ,ఐటీడీపీ చైతన్య, 42 డివిజన్ ప్రెసిడెంట్ పత్తి నాగేశ్వరావు,ప్రధాన కార్యదర్శి పచ్చవా మల్లికార్జున,డివిజన్ కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## కొండపల్లి బొమ్మలు మన వారసత్వ సంపద

### వాటిని కాపాడుకోవడం మన బాధ్యత: ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
### కొండపల్లిలో బొమ్మల మేళా ప్రారంభం



విజయవాడ, ఏప్రిల్ 18 (నేటి శుభోదయ):- కొండపల్లి బొమ్మలు, కొండపల్లి ఖిల్లా మన వారసత్వ సంపదని వీటిని ఆదరించి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. కొండపల్లిలోని బొమ్మల కాలనీలో బొమ్మల మేళాను జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ తో కల్సి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్, బొమ్మల తయారీ ఎక్స్పిరియన్స్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా బొమ్మల మేళాను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇది కేవలం బొమ్మల ప్రదర్శన మాత్రమే కాదని, మన చరిత్రను గుర్తు చేసుకునే రోజు అని, మన వారసత్వాన్ని కాపాడే సంకల్పం చేసే రోజు అన్నారు. మన మైలవరం నియోజకవర్గంలో ఉన్న కొండపల్లి ఖిల్లా మన ప్రాంతానికి గర్వకారణం అని, మన చరిత్రకు ఖిల్లా ప్రతీకగా నిలుస్తోందన్నారు. శతాబ్దాల క్రితం నిర్మించబడిన కోట మన సంస్కృతి, మన వైభవం, మన శౌర్యానికి దర్పణం పడుతున్నాయన్నారు. మన సంప్రదాయ కళకు ప్రతీక అయిన ఈ బొమ్మలు కేవలం ఆటబొమ్మలు కాదన్నారు. ఇవి మన సంస్కృతి, మన కళాకారుల ప్రతిభ, మన జీవన విధానాలు ప్రతిబింబిస్తున్నాయన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ హస్తకళను కాపాడటం మన బాధ్యత అన్నారు. తాను పాల్గొనే ప్రతి కార్యక్రమంలో కొండపల్లి బొమ్మలను జ్ఞాపికలుగా సమర్పిస్తూ కొండపల్లి బొమ్మలు మార్కెటింగ్ను ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. దీనివల్ల కొండపల్లి బొమ్మలపై ఆధారపడి జీవిస్తున్న కళాకారులకు చేయూత లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కొండపల్లి బొమ్మలను విశేషంగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. బొమ్మలను తయారు చేసే కళాకారులే మన నిజమైన వారసత్వ సంరక్షకులు అని అన్నారు. బొమ్మల కళాకారులను ప్రోత్సహించి వారి జీవనోపాధిని మరింత బలపరచడానికి తన వంతుగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ హస్తకళను యువతలోకి తీసుకెళ్లాలన్నారు. కొండపల్లి బొమ్మల తయారీలో నైపుణ్యత, సృజనాత్మకతో నూతన ఆవిష్కరణలు చేసే వారిని గుర్తించి మొదటి పది స్థానాల్లో నిలిచిన 10 మందికి వచ్చే ఏడాది ఇదే రోజున 50 వేలు చొప్పున 5లక్షలు బహుకరిస్తామని ప్రకటించారు. కొండపల్లి ఖిల్లా అభివృద్ధి, సంరక్షణ కోసం ప్రణాళిక బద్దంగా కృషి చేస్తామని అన్నారు. టూరిజం అభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పన, శుభ్రత, పరిరక్షణ అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా ప్రజల భాగస్వామ్యంతోనే వారసత్వాన్ని కాపాడటం సులభం అవుతుందన్నారు. కొండపల్లి ఖిల్లాకు గత ప్రభుత్వంలో చీకటి రోజులు వచ్చాయన్నారు. అంతకు ముందు సీఎం చంద్రబాబు ఇక్కడ లేజర్ షో ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మన కొండపల్లి ఖిల్లాను కాపాడుకుందాం, మన బొమ్మలను ప్రోత్సహిద్దాం, మన వారసత్వాన్ని గర్వంగా ముందుకు తీసుకెళ్దాం అంటూ మైలవరం నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. మన చరిత్రను కాపాడితేనే మన భవిష్యత్తు బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్లు జీవించు చిట్టితల్లీ'.. పునర్విక‌కు రు.16కోట్ల ఇంజెక్షన్

### -మంత్రి నారా లోకేశ్ ట్వీట్



అమరావతి, ఏప్రిల్ 18,( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ టైప్-1) వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్విక అనే చిన్నారికి శనివారం వైద్యులు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ చేసినట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ మేరకు తాను ఇచ్చిన హామీ నెరవేరిందంటూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఈ చిన్నారికి ఇంజెక్షన్ కోసం రూ.16 కోట్లు అవసరమైన విషయం తెలిసిందే. దాతలు స్పందించి రూ.10 కోట్లు మేర సమకూర్చగా చిన్నారి తల్లిదండ్రులు 'ఎక్స్'లో చేసిన అభ్యర్థనకు స్పందించిన మంత్రి నారా లోకేశ్ . మిగతా రూ.6 కోట్లు సమకూర్చడం తన బాధ్యత అని ఆ కుటుంబానికి ఫిబ్రవరిలో హామీ ఇచ్చారు. ఈ మేరకు విదేశాల నుంచి జోల్ జెన్ స్మా ఇంజెక్షన్ను లోకేశ్ తెప్పించగా.. ఆయన సమక్షంలోనే హైదరాబాద్లోని రెయిన్బో ఆసుపత్రిలో వైద్యులు శనివారం పునర్వికకు ఇంజెక్షన్ చేశారు. ఈ నేపథ్యంలో 'నా హామీ నెరవేరింది. పునర్వికకు ఈ రోజు ఇంజెక్షన్ చేశారు. నూరేళ్లు జీవించు చిట్టి తల్లీ' అని పేర్కొంటూ లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. తమకు అండగా నిలిచి, తమ పాప ప్రాణాల్ని కాపాడేందుకు సాయం చేసిన మంత్రి లోకేశ్కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరీ చిన్నారి వెల్దుర్తికి చెందిన సురేష్, పుష్పావతి దంపతుల కుమార్తె పునర్వికశ్రీ గతేడాది ఏప్రిల్ 12న జన్మించింది. పుట్టిన మూడు నెలల అనంతరం పాపలో కదలికలు లేకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. కోట్లలో ఒకరికి ప్రబలే ఎస్ఎమ్ఏ వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ వ్యాధి నివారణకు రూ.16కోట్లు విలువ చేసే ఔషధం అవసరం. చిన్నారి వైద్యసేవలకు దాతలు సహకరించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. దీంతో పాప పరిస్థితి తెలుసుకున్న దాతలు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. వీటితో పాటు సామాజిక మాధ్యమాల్లో సైతం ఈ విషయం చక్కర్లు కొట్టడంతో ప్రజలు సైతం స్పందించి విరాళాలు సేకరించి ఇచ్చారు. మంత్రి నారా లోకేశ్ చొరవ తీసుకొని, స్వయంగా పర్యవేక్షించి విదేశాల నుంచి ఇంజెక్షన్ తీసుకొచ్చేందుకు కృషి చేయగా.. ఆయన సమక్షంలోనే వైద్యులు పాపకు ఇంజెక్షన్ చేశారు.

## మహిళా రిజర్వేషన్ అడ్డుకోవడం దేశ అభివృద్ధికి అడ్డుకట్ట వేయడమే: గద్దె అనురాధ



విజయవాడ, ఏప్రిల్ 18 (నేటి శుభోదయ):- పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం దేశ మహిళల ఆకాంక్షలకు విరుద్ధమని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు తీసుకువచ్చిన చారిత్రక బిల్లును అడ్డుకోవడం అనేది కోట్లాది మహిళల న్యాయమైన హక్కులను కాలరాయడమేనన్నారు. దేశ రాజకీయ వ్యవస్థలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అత్యవసరతను విపక్షాలు అర్థం చేసుకోలేకపోయాయని విమర్శించారు. మహిళలు కేవలం ఓటర్లు మాత్రమే కాదు, పాలనలో కీలక భాగస్వాములని, వారి గొంతుకను వినిపించే వేదికగా ఈ బిల్లు ఎంతో కీలకమని అన్నారు. "మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అనేది సామాజిక న్యాయం, సమానత్వం వంటి రాజ్యాంగ విలువలకు విరుద్ధం. ఇది కేవలం ఒక రాజకీయ నిర్ణయం కాదు, దేశ అభివృద్ధిని వెనక్కి నెట్టే చర్య" అని అనురాధ పేర్కొన్నారు. మహిళలకు రాజకీయాల్లో స్థానం కల్పిస్తేనే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ అవకాశాన్ని కోల్పోవడం దేశానికి నష్టం అని చెప్పారు. మహిళా సాధికారతపై మాటలకే పరిమితం కాకుండా, చర్యల ద్వారా నిబద్ధతను చూపాల్సిన సమయం ఇదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మహిళా సాధికారత పట్ల ఉన్న చరిత్రను గుర్తుచేస్తూ, ఎన్టీఆర్ మహిళల అభ్యున్నతికి పునాది వేసిన మహానేత అని తెలిపారు. మహిళలకు ఆస్తిలో హక్కులు కల్పిస్తూ సమాజంలో గౌరవప్రదమైన స్థానం ఇవ్వడంలో ఎన్టీఆర్ తీసుకున్న చారిత్రక నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. దాని సాగింపుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటి నుంచి కూడా ఒక మహిళా పారిశ్రామిక వేత్త ఉండాలని ఆశీస్తూ, కోటి మంది డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేశారని తెలిపారు. డ్వాక్రా మహిళలు ఉత్పత్తులు ఐక్యరాజ్య సమితికి స్థాయికి చంద్రబాబు తీసుకువెళ్లారని గుర్తు చేశారు. ఆ దిశలోనే టీడీపీ ఎప్పటికీ మహిళల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా విపక్షాలు తమ అసలు వైఖరిని బయటపెట్టాయని, మహిళల ఓట్ల కోసం మాత్రమే రాజకీయాలు చేస్తూ, వారి హక్కుల విషయంలో వెనక్కి తగ్గడం దురదృష్టకరమని గద్దె అనురాధ మండిపడ్డారు. ఇది మహిళలపై రాజకీయ ద్రోహమని, దీనికి మహిళలు తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. చివరిగా, మహిళా హక్కుల పరిరక్షణలో టీడీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో మహిళల సాధికారత కోసం మరింత బలమైన పోరాటం కొనసాగిస్తామని అనురాధ తెలిపారు. మహిళలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని ఆమె స్పష్టం చేశారు

## ఉర్దూ హైస్కూల్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఆకస్మిక తనిఖీ చేసిన బొండా రవితేజ



విజయవాడ, ఏప్రిల్ 18 (నేటి శుభోదయ):- 25వ డివిజన్ అరండల్ పేటలోని ఏపీజే అబ్దుల్ కలాం ఉర్దూ హై స్కూల్‌లో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, ప్రముఖ న్యాయవాది బొండా రవితేజ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "డొక్కా సీతమ్మ మధ్యాన్న భోజన పథకం" అమలు తీరును స్వయంగా పరిశీలిస్తూ, పాఠశాలలోని వంటగదులు, బాత్‌రూములు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించిన బొండా రవితేజ వారికి ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థులు మెనూలో సాంబార్ రైస్ ఇవ్వాలని కోరగా, వెంటనే ఆ సూచనను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకొని వెళ్లి మెనూలో సాంబార్ రైస్‌ను చేర్చాలని సూచించారు, విద్యార్థుల అభిప్రాయాలను గౌరవించడం ద్వారా పాఠశాల వాతావరణాన్ని మరింత మెరుగుపరచాలని ఆయన తెలిపారు. ఉర్దూ విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి కూర్చుని భోజనం చేస్తూ ఆహార నాణ్యతను పరిశీలించారు, భోజనం రుచిగా, నాణ్యంగా ఉందని విద్యార్థులు చెప్పడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. అనంతరం రవితేజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమర్థ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని, మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థి కిట్లు వంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని, సెంట్రల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎటువంటి సౌకర్యాలు తగ్గకుండా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఆయన వెల్లడించారు, ప్రతి పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, సౌకర్యాలు అందుతున్నాయా అనే అంశాన్ని నిరంతరం పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆటల కోసం ్రు మాస్టర్ అవసరమని కోరగా, ఆ విషయాన్ని వెంటనే ఎమ్మెల్యే బొండా ఉమా దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని రవితేజ హామీ ఇచ్చారు, విద్యార్థుల అభివృద్ధి కోసం అవసరమైన ప్రతి చర్యను తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు మాచర్ల పావని, డివిజన్ అధ్యక్షులు మాచర్ల గోపినాథ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇనుకుల సాయిబాబు, విజయ కృష్ణ సూపర్ బజార్ డైరెక్టర్ దొంగర ఆంజనేయులు, సీనియర్ నాయకులు, 25వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు ాజీ అబ్దుల్ ఖాలం హైస్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదనరావు, ఎలిమెంట్రీ స్కూల్ ప్రిన్సిపాల్ రెహాన సుల్తానా పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకుని నిల్వ చేసుకోవాలి

### విద్యార్థులు, మహిళల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యం ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఏప్రిల్ 18 (నేటి శుభోదయ):- వర్షం పడినప్పుడు ప్రతి నీటి బొట్టును భూమిలోకి వెళ్ళేలా చేసి భూమిలో నిల్వ ఉంచుకుని మన భవిష్యత్ అవసరాల కోసం వినియోగించుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.. అందుకు తమ ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యి అవగాహన పెంచుకుని నీటి సంరక్షణ చర్యల్లో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు. శనివారం ఉదయం తూర్పులోని 5వ డివిజన్ క్రీస్తురాజుపురం రోడ్డులో ఉన్న క్రైస్ట్ ది కింగ్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆవరణలో స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె హాజరయ్యారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని, అందువల్ల పాఠశాలల్లో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులు, మహిళల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డెప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్రమోడి స్వచ్ఛ భారత్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలలు, డ్వాక్రా మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టారన్నారు. స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డెప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్రమోడికి ఎమ్మెల్యే గద్దె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ జలధారజలహారతి పేరుతో నీటిని పొదుపు చేయడంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. నీరు కలుషితం కాకుండా ఏమి చేయాలనేది, నీటి నిల్వ, నీటి సంరక్షణ వంటి విషయాలపై అధికారులు ప్రజలకు వివిధ రూపాల్లో అవగాహన కల్పిస్తారన్నారు. మన అవసరాలను నీరు చాలా అవసరమని, నీటిని ఎలా నిల్వ చేయాలనే, భూమిలోకి నీటిని ఎలా పంపాలనే విషయంపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం వెల్లివిరుస్తుందని, వాతావరణ కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చునని చెప్పారు. వర్షం నీటిని ఒడిసి పట్టి భూమిలో నిల్వ ఉంచుకుని మన అవసరాలను ఉపయోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలోనే అనేక సార్లు చెప్పారని, అందులో భాగంగానే ప్రతి నెలా మూడో శనివారం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. అందులో విద్యార్థులను, డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. నీటి భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు నెల రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహిస్తామని గద్దె తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ పుష్ప మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈకార్యక్రమంలోటీడీపీ నాయకుడు నందిపాటి దేవానంద్, బచ్చులకూర అజయ్‌కుమార్, యలమంచిలి రాజేష్, దోమకొండ రవి, నర్రా సుబ్బారావు, షేక్ షరీఫ్, నామిళ్ళపల్లి రామారావు, రాచమల్ల ఆంజనేయులు, బొరుగడ్డ వరప్రసాద్, అనీఫ్, కట్టవరపు కిషోర్, కార్పోరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఎఎంవోహెచ్ గోపాల్ నాయక్, సీడీవో ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జలం జీవనాధారం. దానిని మనం పరిరక్షించుకోవాలి : డి చంద్రశేఖర్



విజయవాడ, ఏప్రిల్ 18 (నేటి శుభోదయ):- జలం జీవనాధారం అని, దానిని మనం పరిరక్షించుకోవాలని విజయవాడ నగరపాలకు సంస్థాదనపు కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఉదయం పున్నమి ఘాట్ భవానిపురం లో జరిగిన స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడమే కాకుండా ప్రజల్లో స్వచ్ఛత వైపు మెరుగైన అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతున్నామని తెలిపారు. ఈ నెలలో ప్రధాన అంశమైన జల ధార, జల హారతి గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని అందులో భాగంగా స్వర్ణాంధ్ర కార్యక్రమంలో నగరంలో ప్రవహించే నది, కాలువలు కలుషితం చేయకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి, వర్షపు నీరుని ఇంకుడు గుంతలతో మనం ఎలా వాడుకోవచ్చు, భూగర్భ జలాలను ఎలా సంరక్షించుకోవాలి, వాడుక నీటిని శుద్ధి చేసిన తర్వాత వాటిని ఎలా ఉపయోగించుకోవాలి వాటి అంశాలపై ఈ కార్యక్రమంలో అక్కడ వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి. రమ్య కీర్తన, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## నది ప్రవాహాలను కలుషితం కాకుండా చూసుకోవడం మన బాధ్యత సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా




విజయవాడ, ఏప్రిల్ 18 (నేటి శుభోదయ):- నది ప్రవాహాలను కలుషితం కాకుండా చూసుకోవడం మన బాధ్యత అని సెంట్రల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఎంకే బేగ్ స్కూల్, అజిత్ సింగ్ నగర్ లో జరిగిన స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని రాష్ట్రం మొత్తం పండగల చేస్తోందని, ప్రజలకు కేవలం స్వచ్ఛతే కాకుండా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పిస్తున్నారని అన్నారు. జలధరను జల హారతి ఇచ్చి సంరక్షించుకోవాలి అంటే వనరులను కలుషితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో వర్షపు నీటిని ఇంకుడు గుంటలతో పరిరక్షించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భూగర్భ డ్రైనేజ్ వల్ల ప్రతి ఒక్కరు ఇంటిలో ఉన్న వాడుక నీరుని శుద్ధి చేసి మరల వినియోగించేలా సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ద్వారా చర్యలు తీసుకుంటుందని పూర్తి స్థాయిలో ప్రజలందరూ వాడుక నీరును శుద్ధి చేసేలా మినీ ఎస్టిపిల కోసం కూడా ప్రణాళికలను సిద్ధం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, సిడిఓ జగదీశ్వరి, ఎంకే బేగ్ స్కూల్ హెడ్ మాస్టర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ' భక్తుల సేవతో పాటు సిబ్బంది సంక్షేమమూ ప్రాధాన్యమైనదే '



విజయవాడ, ఏప్రిల్ 18 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం మధ్యాహ్నం 'ఉద్యోగుల గ్రీవెన్స్ డే' కార్యక్రమం నిర్వహించబడింది. మహా మండపం నాలుగవ అంతస్తులోని కార్యనిర్వహణాధికారి ఛాంబర్‌లో మధ్యాహ్నం 3 గంటల నుండి ఈ కార్యక్రమం జరిగింది. గత కొంతకాలంగా వరుస ఉత్సవాలు, పండగలు, భక్తుల రద్దీ కారణంగా సిబ్బంది అంతా భక్తుల సేవలో నిమగ్నమై ఉన్నందున ఇటీవల గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించలేకపోయామని, అయితే, భక్తుల సౌకర్యార్థం నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది సంక్షేమం కూడా అంతే ముఖ్యమని భావించి సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు ఈవో వీకే శీనా నాయక్ తెలిపారు. అన్ని కేడర్లకు చెందిన ఆలయ సిబ్బంది ఈ గ్రీవెన్స్‌లో పాల్గొని, తమ వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలను ఈ.ఓ కు వివరించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్, సూపరెండెంట్స్ హాజరై, సమస్యల పరిష్కారానికి అవసరమైన డేటాను అందించారు. సిబ్బంది అందించిన వినతులను పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఈ.ఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఈ.ఓ మాట్లాడుతూ, "దేవస్థాన అభివృద్ధిలో సిబ్బంది పాత్ర కీలకమైందని, వారి సమస్యలను పరిష్కరించడం ద్వారా మరింత మెరుగైన సేవలు భక్తులకు అందించడానికి మార్గం చూస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల ఏఈవోలు వారి విభాగాల్లో ఉన్న సమస్యలు గురించి ఈవో కి వివరించారు. ఉచిత బ్యాటరీ వాహనాల రాకపోకల మెరుగుదల, దేవస్థానం హాస్పిటల్ లో ఇంకా సౌకర్యాల పెంపుదల, సేవాదారుల సేవల పెంపుదల, పారిశుధ్య సేవలు మరింత మెరుగు పర్చడం గురించి తగు చర్యలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు.

## గుడివాడలో రూ.48 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి

-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-డ్రైనేజీల అభివృద్ధిపై ఎమ్మెల్యే రాము సమీక్ష



గుడివాడ ఏప్రిల్ 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఏపీ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ నిధులు 48 కోట్ల రూపాయలతో గుడివాడ పట్టణ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. ఇది గుడివాడ పట్టణానికి చాలా కీలకమైన ప్రాజెక్ట్ అని ఆయన అన్నారు. గుడివాడ పట్టణ వ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధిపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టి పెట్టారు. 36 వార్డుల పరిధిలో డ్రైనేజీల అభివృద్ధికి అధికారుల రూపొందించిన జాబితాను ఎమ్మెల్యే రాము పరిశీలించారు. ఈ సందర్భంగా సిస్ట్ కన్సల్టెన్సీ ప్రతినిధులు, మున్సిపల్ అధికారులతో పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం ఆయన సమీక్షించారు. గుడివాడ పట్టణ వ్యాప్తంగా 51 స్లం ప్రాంతాలను గుర్తించామని 155 కిలోమీటర్ల పరిధిలో డ్రైనేజీల అభివృద్ధి చేయాల్సి వస్తుందని చెప్తూ 48 కోట్లతో రూపొందించిన అంచనాల నివేదికలను అధికారులు ఎమ్మెల్యే రాముకు చూపించారు. అసలు డ్రైనేజీ వ్యవస్థ లేని ప్రాంతాల్లో, అవుట్ ఫాల్ కూడా ఉండేలా నూతన డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలను అభివృద్ధి చేయాలని అవసరమైతే అదనపు నిధులు తీసుకువస్తానని ఎమ్మెల్యే అధికారులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో పూర్తిస్థాయిలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చెందాలనీ, ఎక్కడా కచ్చా డ్రైన్లు ఉండకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ప్రతి వీధిలో, ప్రతి కాలనీలో పక్కా డ్రైనేజీ వ్యవస్థ ఉండాలనీ, వర్షం వస్తే రోడ్ల మీద నీళ్లు నిలబడే పరిస్థితి ఇక ఉండకూడదన్నారు. ముఖ్యంగా డ్రైనేజీల అవుట్‌ఫ్లో పై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని ,ఎన్ని డ్రైన్లు కట్టినా, నీరు బయటకు వెళ్లే మార్గం సరిగా లేకపోతే ప్రయోజనం ఉండదనీ, అవుట్‌ఫ్లో ఛానల్స్ అన్నీ క్లియర్‌గా ఉండేలా అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చినట్టు చెప్పారు. గుడివాడ ప్రజల చిరకాల కోరికల్లో ఒకటైన ఈ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. పట్టణ రూపురేఖలు మార్చే బాధ్యత అందరిదీ గా భావించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, ఎం.ఈ ప్రసాద్, ఎక్స్పెక్ట్ టీం సిస్ట్ కన్సల్టెన్సీ ప్రతినిధులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, పట్టణ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, మాజీ కౌన్సిలర్ పొట్లూరు కృష్ణారావు, సిస్ట్ కన్సల్టెన్సీ నిపుణుల బృందం, పురపాలక సంఘ ఏ.ఈలు, ఇంజనీరింగ్ విభాగ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ చేసిన మొబైల్ ఫోన్ లను రికవరీ చేసిన పోలీసులు

### బాధితుల ఇంటి వద్దకే వెళ్లి మొబైల్ ఫోన్లను అందించిన పోలీసులు



యాడికి ఏప్రిల్ 18 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : అనంతపురము జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఉత్తర్వుల మేరకు "మీ ఇంటికి మీ మొబైలు" కార్యక్రమములో భాగంగా యాడికి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకోబడిన 08 మొబైలు ఫోన్ లను, తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి ఆద్వర్యంలో యాడికి సిఐ అర్.శ్రీనివాసులు రికవరీ చేసి భాదితుల ఇళ్ల దగ్గరికి వెళ్ళి మొబైలు ఫోన్ లను వారికి అందజేశారు, ఈ కార్యక్రమాన్ని అనంతపురము జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోగొట్టుకోబడిన మొబైల్ ఫోన్ లను రికవరీ చేసి భాదితుల ఇళ్ల దగ్గరికి వెళ్ళి అందజేస్తున్నారు. మొబైలు ఫోన్ లు అందుకున్న వారి వివరాలు: 1)తీరంపురం యోగినాథ్, తండ్రి లక్ష్మీ రంగయ్య, చౌడేశ్వరి కాలనీ యాడికి గ్రామము,2)ఛిన్న పెంచలయ్య, తండ్రి నరసయ్య, పెద్దపేట గ్రామము,3) చాకలి శ్రీనివాసులు, తండ్రి శివ, రాయలచెరువు గ్రామము,4)ఛింతల గోవిందప్ప, తండ్రి నరసింహులు, నగరూరు, గ్రామము,5)శివ శంకర్, తండ్రి లక్ష్మన్న, నిట్టూరు గ్రామము,6)బి. కార్తీక్, తండ్రి కంబయగిరిస్వామి, యాడికి గ్రామము,7) సి . సాయికుమార్, తండ్రి బాలరాజు గుడిపాడు గ్రామము,8) లక్ష్మీనత రెడ్డి, తండ్రి ఆది రెడ్డి, వెంగన్నపల్లి గ్రామము వారు పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాడికి సీఐ శ్రీనివాసులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## ఘనంగా జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదిన వేడుకలు



నేటి శుభోదయ 18 ఏప్రిల్ పల్నాడు జిల్లా కారంపూడి :పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జోలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహి ఈరోజు మిర్యాల గ్రామం,ఎస్సీ, మాదిగ, కాలనీలో,మాచర్ల శాసనసభ్యులు,గౌరవ,శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారి జన్మదినోత్సవాన్ని,కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించిన, టిడిపి నాయకులు,ఆలూరు అబ్రహం, పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు, కందుకూరి రమేష్ మాదిగ గారు, పాలవాయి ఏసుపాదం, కందుకూరు చిన్ని యేసు, కందుకూరు సాగర్, కందుకూరి ముత్తయ్య,మామిడి ఏసురత్నం, కందుకూరి యేసురత్నం,లంకెపల్లి యోహాను, ఎడవల్లి భూపతి, ఆలూరి విద్యాసాగర్ మాదిగ, కందుకూరి మరిబాబు, కందుకూరి దేవిడ్, కందుకూరి అశోక్, ఇరిగి నరసయ్య, మామిడి దేవిడ్,మరియు టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కాంపాక్టర్ బిన్నులు నిండిపోయేంతవరకు ఉంచొద్దు

విజయవాడ, ఏప్రిల్ 18 (నేటి శుభోదయ):- కాంపాక్టర్ బిన్నులలో 75%తో నిండిన వెంటనే వాటిని వెహికల్స్ తో తొలగించాలని చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. అర్జునరావు అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్. యం ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో ప్రజా ఆరోగ్య విభాగం శాఖధిపతి డాక్టర్ కె. అర్జునరావు సిబ్బందితో నగర పారిశుధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు మాట్లాడుతూ 100% డోర్ టూ డోర్ కలెక్షన్ జరగాలని, ప్రతిరోజు సైడ్ కాలువలలో పూడికలు తీయాలని, కంపాక్టర్ బీన్స్ లో 75% వ్యర్థాలు నిండిన వెంటనే వాటిని తొలగించే ఏర్పాట్లు చేయాలని, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లతో 50 శాతం ఏర్పాట్లను ప్రోత్సహించాలని, ప్రస్తుతం నాలుగు ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ అమలులో ఉండగా మిగతావి కూడా అదేవిధంగా ప్రోత్సహించాలని అన్నారు. సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైరుహాజరు కాకూడదని ఆఫీస్ వారి అనుమతితోనే సెలవు తీసుకోవాలని, వ్యాపారస్తులు రోడ్డుపైన వ్యర్థాలను పారివేయకుండా అవగాహన కల్పించే విధంగా శానిటరీ




ఇన్స్పెక్టర్ చర్యలు తీసుకోవాలని, ప్రతి షాప్ ముందు వారు చెత్తబుట్టను ఏర్పాటు చేసే విధంగా వాళ్ళకి తెలియపరచాలని లేనిచో అపరాధ రుసుము విధించాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేనిదే వ్యాపారం చేయకూడదని, ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ పొందే విధంగా ఎప్పటికప్పుడు పరిశీలించాలని, తీసుకున్నవారు క్రమ తప్పకుండా రెన్యువల్స్ చేయించుకోనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య కార్మికులు ప్రధాన రహదారులలో పరిశుభ్రపరిచే సమయంలో వారి రక్షణ దృశ్య రెడ్ కోన్స్ వాడాలని, యూనిఫామ్ హ్యాండ్ గ్లౌజెస్ కచ్చితంగా ఉండాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ లో ఎక్కడ లోపం ఉండరాదని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, చెత్తను ఇంటి వద్దనే వేరుచేసి ఇవ్వమని ప్రజలను అవగాహన కల్పించాలని, డీసిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేసి దోమలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. యం ఎల్ ఆయిల్ స్ప్రే క్రమ తప్పకుండా చేయాలని, కాలువలో గుర్రపు డెక్కలను తొలగించాలని అన్నారు. ప్రతి వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ కచ్చితంగా ఉందా లేదా అని పరిశీలించాలని, ప్రతి ప్రైవేట్ ఆర్ ఓ ప్లాంట్ నీటి పరీక్షలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అన్నారు. ప్రజలకు వీధి కుక్కల నుండి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వార్డ్ కమిటీ సభ్యుల సమన్వయం తో సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాసన్, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, శానిటరీ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్ధాంతాలకు కట్టుబడే మంచి వ్యక్తి శ్రీకాంత్

-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-గుడివాడలో ఘనంగా జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పుట్టినరోజు వేడుకలు



గుడివాడ ఏప్రిల్ 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ పట్టణంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. నెహ్రూ చౌక్ సెంటర్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు పాల్గొని శ్రీకాంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన శ్రీకాంత్ కు వివిధ ప్రాంతాలలో నాయకులు సత్కరించారు. అభిమానులు ఏర్పాటు చేసిన మొక్కలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం కొత్తపేట మరియు బేతవోలులో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము పేదలకు, ఆహారాన్ని అందజేశారు. శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు పట్టణంలో పలుచోట్ల వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ సోదరుడు శ్రీకాంత్ కు ముందుగా నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానీ చేరుకొని ఆయనను ఆత్మీయ ఆలింగణం చేసుకున్నారు.శ్రీకాంత్ ను నేను గత కొన్నేళ్లుగా చూస్తున్నాననీ,జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి, పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం గుడివాడలో అహర్నిశలు కష్టపడుతున్నారనీ కొనియాడారు.చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎంత కలిసిమెలిసి ఉంటున్నారో అంతకంటే ఎక్కువ శ్రీకాంత్ నేను కలిసి మేలిసి గుడివాడ అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని ఎమ్మెల్యే రాము అన్నారు. భగవంతుని ఆశీస్సులతో శ్రీకాంత్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. శ్రీకాంత్ పుట్టినరోజు కార్యక్రమాల్లో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రాగడ్డ రవికుమార్,గుడివాడ, రూరల్ మండల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, వాసే మురళి, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి ,లింగం ప్రసాద్ , గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, కూటమి నాయకులు సాయన రాజేష్ ,చేకూరు జగన్మోహన్రావు ,కొదమల గంగాధర్, నాగూర్ బాషా,వసంతవాడ దుర్గారావు, వేమూరి త్రినాథ్, మురళి, సీతారాం, సుబ్రహ్మణ్యం,కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, దేవరపల్లి కోటి, నిరంజన్, పెద్ద సంఖ్యలో టిడిపి జనసేన పార్టీల నాయకులు, శ్రీకాంత్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వి. వో.ఎ. లకు ఉచితంగా ఫోన్లు పంపిణి

--పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్



పెనమలూరు, ఏప్రిల్ 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) వెలుగు పథకంలో పనిచేస్తున్న మూడు మండలాల్లోని 101మంది వివోఏలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 20వేల విలువ కలిగిన మొబైల్ ఫోన్లను ఉచితంగా ఇచ్చారని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో మొబైల్ ఫోన్స్ పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ ఎగ్ కార్ట్లు కూడా పంపిణీ చేయడం జరిగిందని,మొబైల్ ఫోన్స్ పెనమలూరు మండలానికి 26, కంకిపాడు మండలానికి 43, ఉయ్యూరు మండలానికి 32 మొత్తం 101 ఫోన్లు ఇంచ్చారన్నారు. పెనమలూరు మండలంకు 3 ఎగ్ కార్ట్స్ అందచేయాగా ఒక్కొక్క ఎగ్ కార్ట్ విలువ 50,000 రూపాయలవిలువైన ఎన్. ఎ. సి. సి. లు కూడా ఉచితంగా ఇచ్చారన్నారు. 35000 విలువగల ఎగ్ కర్టు, 15వేల విలువ గల సామానులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ లబ్ధిదారులకు పంపిణీ చేసారు. వీరబత్తిన ఫాతిమా, షేక్ మస్తానీ పెనమలూరు గ్రామంలోని షేక్ మస్తాన్ బి వణుకూరు గ్రామంలో పంపిణీ చేశారు. , ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అన్ని ధనరామ కోటేశ్వరరావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్, రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు, పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద ప్రసాద్, జంపాని వెంకటేశ్వరరావు,కొనప రెడ్డి వాసు ముక్క మాల విగ్నేష్ చౌదరి యార్లగడ్డ సుచిత్ర చెన్నుపాటి శ్రీనివాసరావు గొలుసు లక్ష్మణ్ మూడు మండలాల పార్టీ నాయకులు, మూడు మండలాల ఏపీఎంలు, సిబ్బంది పాల్గొన్నారు

## టీడీపీ వ్యవహారక జాతీయ అధ్యక్షులుగా నారా లోకేష్ ఎంపిక పట్ల పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీమతి ఖండవల్లి లక్ష్మి శుభాభినందనలు



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.) తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమితులవ్వడం పట్ల రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం దివాన్చెరువు గ్రామంలో ఏపీ, తెలంగాణ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కండవల్లి లక్ష్మి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. లోకేష్ నాయకత్వం రాష్ట్రానికి దిక్సూచి నారా లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్గా బాధ్యతలు చేపట్టడం పార్టీకి కొత్త ఊపిరి పోస్తుందని ఆమె పేర్కొన్నారు. గత కొంతకాలంగా పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని, యువతకు ఆయన ఒక ఆదర్శప్రాయుడని కొనియాడారు. లోకేష్ నాయకత్వంలో టీడీపీ మరింత శక్తివంతంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్నారి పూర్ణికకు అండగా నిలవడం అభినందనీయం ఆపదలో ఉన్న చిన్నారి పూర్ణికకు లోకేష్ అందించిన తక్షణ సహాయం ఆయన మానవత్వాన్ని చాటిచెబుతోందని కండవల్లి లక్ష్మి అన్నారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే గొప్ప మనసున్న నాయకుడని ఆమె అభినందించారు. రాష్ట్రంలో లోకేష్ పాలన మరియు నిర్ణయాలు అమోఘంగా ఉన్నాయని ప్రశంసించారు. ఇదే సమయంలో ప్రతిపక్షాల తీరును ఆమె తీవ్రంగా ఖండించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలను అడ్డుకోవడం ప్రతిపక్షాల సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు. మహిళా సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేని ప్రతిపక్షాలు, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వ నిర్ణయాలను అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తమ పద్ధతి మార్చుకోవాలని, లేనిపక్షంలో మహిళా లోకం తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

## జొన్నాడ గోదావరిలో “భోగి“ సినిమా సందడి



ఏలూరు, నేటి శుభోదయ ::: యాక్షన్ థ్రిల్లర్ సినిమా డైరెక్టర్ గా ప్రసిద్ధికెక్కిన సంపత్ నంది దర్శకత్వంలో రూపొందిస్తున్న “భోగి“ సినిమా షూటింగ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ- రావులపాలెం గోదావరి మధ్యలో చిత్రీకరిస్తున్నారు. కేవలం రాత్రి సమయంలోనే భారీ విద్యుత్తు వెలుగుల మధ్య ఈ షూటింగ్ జరుపుతున్నారు.ఇసుకు తిన్నెలపై హీరో శర్వానంద్ తో ఓ భయానక ఫైటింగ్ దృశ్యాలను చిత్రీకరిస్తున్నారు. అందుకు సంబంధించి అక్కడ భారీ సెట్టింగ్ లను ఏర్పాటు చేశారు. ఈనెల 13న ప్రారంభమైన షూటింగ్ ఆదివారం వరకూ జరుగుతుందని చిత్ర యూనిట్ తెలిపారు. అనంతరం రంపచోడవరం అటవీ ప్రాంతంలో ఈ నెల 25 వరకు ఈ సినిమా షూటింగ్ నిర్వహిస్తామన్నారు.రామచరణ్ తో రచ్చ,గోపీచంద్ తో సిటీ మార్,రవితేజ తో బెంగాల్ టైగర్ వంటి హిట్ సినిమా దర్శకుడు సంపత్ నంది ఈ సినిమా చిత్రీకరిస్తున్నందున భారీ అంచనాలు ఉన్నాయి.1960 లో నార్త్ తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులలో జరిగిన సంఘటనలు ఆధారంగా ఈ సినిమా రూపొందిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్ సినిమాగా పలు భాషల్లో ఈ సినిమా విడుదల చేస్తామని చిత్ర యూనిట్ తెలిపింది. ఇప్పటికే సుమారు 60 శాతం వరకు షూటింగ్ జరిగినట్లు వివరించారు. హీరో శర్వానంద్ సరసన ప్రముఖ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్,డింపుల్ హయాతి లు నటిస్తున్నారని వివరించారు.జొన్నాడ ఏటుగట్టు నుంచి సుమారు మూడు కిలోమీటర్లు వాహనాలు అంతగా వెళ్లని ప్రాంతంలో ఈ షూటింగ్ జరుగుతుంది.పదుల సంఖ్యలో చిత్ర బృందం ఇక్కడ పనిచేస్తున్నారు.అయితే ఈ షూటింగ్ తిలకించడానికి అంతగా ఎవరూ రావడం లేదు. ఎందుకంటే రాత్రి ఎనిమిది గంటల సమయం లో ప్రారంభించి తెల్లవారుజాము వరకూ షూటింగ్ నిర్వహిస్తున్నారు. అంత మారుమూల ప్రాంతానికి వెళ్లడానికి స్థానికులు వెనకాడుతున్నారు.అయితే రావులపాలెం బ్రిడ్జి నుంచి గోదావరి మధ్య విద్యుత్ కాంతులతో జరిగే షూటింగ్ సందడి చేస్తుంది.

# జగన్ సెల్ఫ్ గోల్స్...కాంగ్రెస్ సీనియర్ కఠిన విశ్లేషణ



వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ సెల్ఫ్ గోల్స్ వరసగా వేసుకుంటూ ముందుకు సాగుతున్నారు అని కాంగ్రెస్ సీనియర్ నేత తులసి రెడ్డి తనదైన శైలిలో ఒక కఠిన విశ్లేషణ చేశారు. వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ సెల్ఫ్ గోల్స్ వరసగా వేసుకుంటూ ముందుకు సాగుతున్నారు అని కాంగ్రెస్ సీనియర్ నేత తులసి రెడ్డి తనదైన శైలిలో ఒక కఠిన విశ్లేషణ చేశారు. జగన్ రాజకీయ వైఖరులు ఆయన అనుసరిస్తున్న విధానాల గురించి ఒక యూట్యూబ్ చానల్ లో యాంకర్ అడిగిన ప్రశ్నకు బదులిస్తూ తులసి రెడ్డి జగన్ వర్తమాన పాలిటిక్స్ మీద తన విశ్లేషణను వినిపించారు. మరీ ముఖ్యంగా 2024 ఎన్నికల్లో జగన్ ఓటమి పాలు అయ్యాక రెండేళ్ళ విపక్ష పాత్రలో సెల్ఫ్ గోల్స్ ఎక్కువ అయ్యాయని కూడా విమర్శించారు.

### - మ్యాగ్నెటిక్ సిమెంట్:

నిర్మాణ రంగంలో సరికొత్త సాంకేతిక విప్లవం తప్పుల మీద తప్పులు : జగన్ రాజకీయ జీవితంలో మెరిట్స్ డీ మెరిట్స్ ఉన్నాయని ఆయన విశ్లేషించారు. పదహారు నెలల పాటు జైలులో ఉన్నా కూడా జగన్ జనంలోకి వచ్చి ప్రజల మన్ననలు పొంది 151 సీట్లతో అధికారంలోకి రావడం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనం అంటూనే రెండవ కోణంలో జగన్ పట్టు తప్పు విడుపు లేని తనం వచ్చిన అవకాశాలను ఆయన సరిగ్గా వాడుకోలేకపోవడం మీద కూడా విమర్శలు చేశారు. ముఖ్యంగా ఏపీకి రాజధాని అమరావతి విషయంలో జగన్ తప్పులు చేసుకుంటూ పోతున్నారు అని తులసి రెడ్డి అన్నారు.

### వైసీపీ విషయంలో పవన్ స్టాండ్ మారిందా గోల్డెన్ చాన్స్ మిస్

జగన్ అమరావతి రాజధాని విషయంలో సెల్ఫ్ గోల్ కొట్టుకోవడం వల్ల ఈ రోజున ఏపీలోని మూడు ప్రాంతాలలో జనాల దృష్టిలో ఒక నమ్మలేని విధానంతో ఉన్న నేతగా నిలిచారు అని అన్నారు. ఆయన 2019 ఎన్నికలకు ముందు అమరావతిలోనే ఇల్లు కట్టుకున్నాను అని ఆ వైపునకు అనుకూలంగా మాట్లాడారు అని గుర్తు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత మూడు రాజధానులు పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు దానికి న్యాయ స్థానాలలో ఓటమి ఎదురైంది అని చెప్పారు. అలాగే ప్రజా కోర్టులో సైతం 11 సీట్లకే పరిమితం అయ్యారని గుర్తు చేశారు. అయినా సరే జగన్ రాజధానికి చట్టబద్ధత విషయంలో తన పార్టీ పరంగా వ్యవహరించిన తీరుతో తో గోల్డెన్ చాన్స్ మిస్ చేసుకున్నారు అన్నారు.

### - గడప దాటని.. -తోట- రాజకీయం.. !

అవినీతి జరిగితే ప్రశ్నించాలి : అమరావతి రాజధాని విషయంలో మూడు ప్రాంతాల ప్రజలు ఒకే మాట మీద ఉన్నారు అని జగన్ అన్నారు. ఆ విషయంలో వారు జగన్ కానీ వైసీపీ కానీ చేసే వాదనతో ఏకీభవించరని అన్నారు. జగన్ తన పార్టీ ఎంపీలతో లోక్ సభ రాజ్యసభలలో వాకౌట్ చేయించకుండా చట్టబద్ధతకు మద్దతు ఇస్తూ అక్కడ అవినీతి జరిగితే ప్రశ్నించి ఉండాల్సి ఉందని అన్నారు. అలా చేసి ఉంటే జనాలకు రాజధాని మీద వైసీపీ క్లారిటీ ఇచ్చినట్లుగా ఉండేదని అన్నారు. కానీ మంచి అవకాశాన్ని వైసీపీ పోగొట్టుకుందని తులసి రెడ్డి అన్నారు.

### - ప్రపంచంలోనే తొలి ఎయిర్ ట్యాక్సీ స్టేషన్..

ఘనత సాధించిన దుబాయ్.. అసెంబ్లీకి గైర్ హాజరు : ఇక గడచిన రెండేళ్ళుగా అసెంబ్లీకి వైసీపీ గైర్ హాజరు కావడం మీద కూడా తులసి రెడ్డి తప్పు పట్టారు. ఇది కూడా సెల్ఫ్ గోల్ అని అన్నారు. అసెంబ్లీకే పోని పార్టీకి జనాలు ఎందుకు ఓటేయాలి అన్నది ఉత్పన్నం అయితే వైసీపీకే రాజకీయ నష్టం అని ఆయన అన్నారు. అదే విధంగా విపక్షంలో ఉన్న పార్టీగా సభలో ప్రజా సమస్యలను చర్చించాల్సి ఉండగా దుమ్మా కొట్టడం వైసీపీకే ఇబ్బందికరం అని అన్నారు.

### రప్పా రప్పా అంటూ

: వైసీపీని ఇబ్బంది పెట్టే మరో అంశం రప్పా రప్పా రాజకీయం అని. అది పవర్ ఫుల్ స్లోగన్ అని అనుకుంటున్నారని తులసీరెడ్డి ఎద్దేవా చేశారు. జనాల్లో నెగటివ్ ఇంపాక్ట్ ని అది కలుగచేస్తుందని ఆయన అన్నారు ఈ విషయం వైసీపీ అధినాయకత్వం గుర్తించకపోవడం విడ్డూరం అని అన్నారు. ఇలా వైసీపీ సెల్ఫ్ గోల్స్ వేసుకుంటూ పోతోందని మళ్లీ అధికారంలోకి వస్తుందా రాదా అంటే చూడాల్సి ఉందని తులసి రెడ్డి విశ్లేషించారు. మరి దీని మీద వైసీపీ నాయకులు ఎంత మంది అంగీకరిస్తారో చూడాలి. అయితే వైసీపీలోనూ అంతర్గతంగా వీటి మీదనే చర్చ సాగుతోందని అంటున్నారు. ఏది ఏమైనా అధినాయకత్వం తీరు మారాలని అంతా కోరుకుంటున్నారు.

# సీఎంను కలిసిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. పెళ్లి పిలుపులు మొదలయ్యాయిగా!

**యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే ఇంటివాడు కాబోతున్నారు. ఇటీవలే కావ్య రెడ్డితో నిశ్చితార్థం చేసుకున్న ఈ హీరో, ఇప్పుడు తన పెళ్లి పనుల్లో బిజీగా మారిపోయారు.**



యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే ఇంటివాడు కాబోతున్నారు. ఇటీవలే కావ్య రెడ్డితో నిశ్చితార్థం చేసుకున్న ఈ హీరో, ఇప్పుడు తన పెళ్లి పనుల్లో బిజీగా మారిపోయారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్లను కలిసి తన వివాహానికి సాదరంగా ఆహ్వానించారు. తిరుమల శ్రీవారి సన్నిధిలో జరగనున్న ఈ వేడుకకు రాజకీయ, సినీ ప్రముఖులను స్వయంగా కలిసి పిలుపులు అందుజేస్తున్నారు. ఆ వివరాలు చూద్దాం..

### - ఒంటరితనంలోని సుఖం:


టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ల డైలమా సీఎం నివాసంలో బెల్లంకొండ సందడి: బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన వివాహ వేడుకకు సంబంధించి తొలి ఆహ్వాన పత్రికను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు. తన కుటుంబ సభ్యులతో కలిసి అమరావతిలోని సీఎం నివాసానికి వెళ్లిన సాయి శ్రీనివాస్, వివాహ పత్రికను అందించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆయనను ఆత్మీయంగా పలకరించి, కాబోయే దంపతులకు తన ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

### - బాలీ రిసార్టులో -రాజా సాబ్- బ్యూటీ..

మన బీచ్లేవీ నచ్చవెందుకు లోకేష్ను కలిసిన 'రాక్షసుడు' హీరో: ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారా లోకేష్ను కూడా బెల్లంకొండ కుటుంబం కలిసింది. లోకేష్కు పెళ్లి శుభలేఖను అందించి, తమ ఇంట్లో జరగబోయే శుభకార్యానికి రావాలని కోరారు. సాయి శ్రీనివాస్తో లోకేష్కు ఉన్న మంచి పరిచయం నేపథ్యంలో, వీరి భేటీ చాలా సరదాగా సాగింది. ఇక లోకేష్ కూడా ఈ యువ హీరోకు అభినందనలు తెలుపుతూ, వైవాహిక జీవితం అద్భుతంగా సాగాలని ఆకాంక్షించారు. దీంతో పెళ్లి పిలుపుల సందడి అధికారికంగా మొదలైనట్లయింది.

### - ప్రభాస్ తర్వాత ఈ హీరో ఒక్కడికే ఆ ఛాన్స్!

ఏప్రిల్ 29న తిరుమలలో ఘనంగా వివాహం: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, కావ్య రెడ్డిల వివాహం ఏప్రిల్ 29వ తేదీన జరగనుంది. అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుమల ఈ వేడుకకు వేదిక కాబోతోంది. ఇక శ్రీవేంకటేశ్వర స్వామి సాక్షిగా వీరిద్దరూ ఒక్కటి కానున్నారు. ఇటీవలే వీరి నిశ్చితార్థం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య చాలా గ్రాండ్గా జరిగింది. ఇప్పుడు వివాహాన్ని కూడా అదే స్థాయిలో, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిపించేందుకు బెల్లంకొండ సురేష్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



### - వయసుకు, క్రేజ్కు మించి సినిమాలు చేస్తున్నాడా పెళ్లి పనుల్లో బిజీ బిజీ..

సినిమాలకు బ్రేక్!: పెళ్లి తేదీ దగ్గర పడుతుండటంతో సాయి శ్రీనివాస్ తన షూటింగ్లకు చిన్న విరామం ఇచ్చారు. ప్రస్తుతం ఈ హీరో చేతిలో కొన్ని క్రేజీ ప్రాజెక్టులు ఉన్నప్పటికీ, తన జీవితంలోని ఈ ముఖ్యమైన ఘట్టం కోసం సమయాన్ని కేటాయిస్తున్నారు. సినీ పరిశ్రమకు చెందిన మరికొంతమంది పెద్దలను కూడా ఆయన త్వరలోనే కలిసి ఆహ్వానించనున్నారు. మాస్ ఇమేజ్ ఉన్న ఈ హీరో పెళ్లి వార్త విన్న అభిమానులు, సోషల్ మీడియా వేదికగా అభినందనల వర్షం కురిపిస్తున్నారు. టాలీవుడ్లో మరో బ్యాచిలర్ హీరో వివాహ బంధంలోకి అడుగుపెడుతుండటం విశేషం. ఏప్రిల్ 29న తిరుమలలో జరగబోయే ఈ పెళ్లి వేడుక కనుల పండువగా సాగాలని, కొత్త దంపతులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని మనమూ కోరుకుందాం!

# వైసీపీ విషయంలో పవన్ స్టాండ్ మారిందా

**వైసీపీని అధికారంలోకి రానిచ్చేదు లేదు అంటారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్.**



వైసీపీని అధికారంలోకి రానిచ్చేదు లేదు అంటారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్. ఆయన 2014లో తాను పార్టీ పెట్టినా పోటీ చేయకపోవడానికి కారణం వైసీపీని అధికారంలోకి రానీయకూడదనే అని ఆ రోజుల్లో అనేక సార్లు బాహాటంగానే చెప్పేశారు. ఇక 2019లో టీడీపీ అధికారంలో ఉంది. పవన్ విడిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో కూడా ఆయన ఎక్కువగా వైసీపీని విమర్శించారు అన్నది ఉంది అధికార టీడీపీని పక్కన పెట్టేసి వైసీపీని గట్టిగా టార్గెట్ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో విపక్ష ఓట్లను చీల్చి మరోసారి బాబుని గెలిపించడానికే పవన్ విడిగా పోటీ చేశారు తప్పించి ఆయనకు టీడీపీతో విభేదాలు ఏమీ లేవని వైసీపీ ప్రచారం చేస్తూ వచ్చింది.

### - జగన్ సెల్ఫ్ గోల్స్...

కాంగ్రెస్ సీనియర్ కఠిన విశ్లేషణ కూటమి కట్టడం వెనక : మరో వైపు చూస్తే 2024 ఎన్నికలకు ముందు పవన్ కూటమి కట్టారు. టీడీపీ బీజేపీలను ఆయన కలిపారు. ఆ విధంగా బలమైన కూటమి తయారైంది. 151 సీట్లతో అధికారంలో ఉన్న వైసీపీకి కేవలం 11 సీట్లకే పరిమితం చేసింది. ఈ దెబ్బకు వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోయింది. ఇక కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్ళు దాటింది. మరో మూడేళ్లలో ఏపీలో ఎన్నికలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎక్కువగా టీడీపీ వర్సెస్ వైసీపీ అన్నట్లుగానే రాజకీయ యుద్ధం జరుగుతోంది. పవన్ కళ్యాణ్ అయితే సందర్భం దొరికిన ప్రతీ సారీ వైసీపీ మీద విమర్శలు చేస్తూనే ఉన్నారు. అయితే జనసేనలోని కీలక నేతలు మాత్రం పెద్దగా స్పందించడం లేదు. దాంతో తాజాగా జరిగిన పార్టీ అధికార ప్రతినిధుల సమావేశంలో పవన్ మాట్లాడుతూ వైసీపీ మీద విమర్శలు గట్టిగా చేయాల్సిందే అని ఆదేశించారు.

### - మ్యాగ్నెటిక్ సిమెంట్:

నిర్మాణ రంగంలో సరికొత్త సాంకేతిక విప్లవం మాటకు మాట : వైసీపీ చేసే ప్రతీ విమర్శకూ జనసేన తరపున జవాబు చెప్పాల్సిందే అని పవన్ కోరారు. అంతే కాదు ప్రభుత్వం పరంగా ఏమి చేశామో చెప్పాలని కూడా సూచించారు. వైసీపీ చేసే రాజకీయ విమర్శలకు కచ్చితంగా కౌంటర్లు ఇచ్చి తీరాల్సిందే అని కూడా ఆయన చెప్పడం విశేషం. వైసీపీని ఎక్కడా స్పేర్ చేయాల్సిన అవసరం లేదని పవన్ చెప్పుకొచ్చారు. ఈ విషయంలో ఎవరూ కూడా ఉదాశీనంగా ఉండరాదని పవన్ స్పష్టం చేశారు. కూటమిలో జనసేన : కూటమిలో జనసేన భాగస్వామ్యంగా ఉందన్న సంగతిని అంతా గుర్తు పెట్టుకోవాలని ఆయన కోరారని చెబుతున్నారు కేవలం టీడీపీ మాత్రమే కూటమి కాదని చెప్పారు. అందువల్ల ప్రభుత్వాన్ని అంటే జనసేన తరపున కూడా గట్టిగా జవాబు చెప్పే స్థాయిలో పార్టీ నేతలు ఉండాలని అన్నారు. సబ్జెక్ట్ తోనే వైసీపీకి జవాబు చెప్పాలి కానీ అనుచిత పదాలు వాడవద్దని భాష విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వైసీపీ వారు మాదిరిగా మాట్లాడవద్దని కూడా దిశా నిర్దేశం చేశారు.

### - గడప దాటని.. -తోట- రాజకీయం.. !

పవన్ వైఖరి మీద : ఏపీలో పదిహేనేళ్ళ పాటు కూటమి ప్రభుత్వం కొనసాగాలి అన్న తన వైఖరి మీద పవన్ గట్టిగా నిలబడ్డారు అని అంటున్నారు. ఆయన రెండవ మాటకు తావు ఇవ్వడం లేదు జనసేనకు కలిగే రాజకీయ లాభ నష్టాలను కూడా ఆయన ఏ మాత్రం పట్టించుకోవడం లేదు, ఏపీలో వైసీపీని మళ్ళీ అధికారంలోకి రానీయకూడదు అన్న తన పాత స్టాండ్ కే పవన్ కట్టుబడి ఉన్నారని మరోసారి తేటతెల్లం అయింది అంటున్నారు. పవన్ చెప్పారు కాబట్టి ఇక మీదట జనసేన నేతలు వైసీపీ మీద గట్టిగా విరుచుకుపడే అవకాశం ఉందా అన్న చర్చ అయితే సాగుతోంది.

